వరంగల్ వార్త



వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

శుక్రవారం 14, మార్చి 2025 16 పేజీలు


## ఖానాపురంలో ఘోర రోడ్డు ప్రమాదం





2లో.. ఇరువురి మృతి




సాన్‌మారియా పాఠశాలలో నిర్వాకం..!!

మానసిక ఆందోళనకు గురౌవుతున్న చిన్నారి గుండెలు

పూర్తి ఫీజుకట్టలేదని పరీక్షరాయించకుండా పక్కన డైనింగ్ హాల్లో కూర్చోపెట్టారని విద్యార్థి ఆవేదన

2 లో..

# నో ఫీజ్... నో ఎగ్జామ్స్..!

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

విద్యను అభ్యసించేందుకు వచ్చే చిన్నారులకు పాఠశాలల యాజమాన్యాలు వారికి చదువుచెప్పేదానికంటే ముందు వారినుంచి ఫీజు ఎలా వసూలు చేసుకోవాలనే ఉద్దేశంతోనే పరీక్షలు నిర్వహిస్తు విద్యార్థుల మానసిక ఆందోళనతో చెలగాటమాడుతున్నట్లుగా వారు వ్యవహరిస్తున్న తీరుచూస్తే అది నిజమేనని అనిపిస్తుంది. వార్షిక పరీక్షలు సమీపించిన తరుణంలో విద్యార్థుల మెడపై ఫీజుల కత్తి వేలాడుతోందని, బకాయిలను రాబట్టుకోవాలనే ఉద్దేశంతో కార్పోరేట్ ప్రైవేటు స్కూల్ యాజమాన్యాలు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నాయి. పరీక్షలు ప్రారంభమయ్యేందుకు ఇంకా సమయం ఉన్నప్పటికీ ఇప్పటికిప్పుడు ఫీజులు వసూలు చేయాలనే లక్ష్యంతో నిర్వాహకులు మొండిగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు కూడా ఉన్నాయి.

## కులమతాలకు అతీతంగా హోళి



2 లో..

సహజసిద్ధమైన రంగులనే వాడాలి

హోళికి ప్రసిద్ధమైనది మొదుగుపువ్వు

నేడే హోళి సంబరాలు

మహబూబాబాద్ బ్యూరో,మార్చి13,ప్రభాతవార్త:

కులమతాలకు అతీతంగా జరుపుకునే ఏకైక పండుగ హోళి పర్వదినం. హోళి వేడుకల్లో సహజసిద్ధమైన రంగులను ఉపయోగించి రసాయనాలతో తయారుచేసిన రంగులకు దూరంగా ఉండాలని నిపుణులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. హోళి వేడుకల్లో ఉపయోగించే రంగుల్లో అనేక రసాయనాలు కలువడం ద్వారా అవి అరోగ్యంపై ప్రభావం చూపుతాయి. ఈ వేడుకలు తెలంగాణ, ఆంధ్ర తెలుగు రాష్ట్రాల్లోనే కాకుండా దేశవిదేశాల్లో ఉన్న తెలుగుప్రజలే కాకుండా అక్కడి వారు సైతం ఈ హోళి వేడుకలను ఘనంగా నిర్వహించుకుంటారు. ఈ వేడుకల్లో చిన్నపెద్ద తారతమ్యం లేకుండా ఒకరికొకరు రంగులు చల్లుకొని హోళి శుభాకాంక్షలు తెలుపుకుంటారు.



2 లో..

## ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదు..

మంత్రి తుమ్మల ఆదేశాలతో విచారణ వేగవంతం..

రైతులను మోసం చేసిన ఆర్గనైజర్ల పైన కఠిన చర్యలు తప్పవు...

వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్లకు కట్టబెట్టేందుకు కేంద్రం కుట్ర.

అధిక వడ్డీలతో రైతులను మోసం చేస్తున్నట్లు క్షేత్ర స్థాయిలో తేటతెల్లం..

తెల్ల కాగితాల మీద తెల్లారుతున్న గిరిజన బ్రతుకులు...

మొక్కజొన్న విత్తన ఉత్పత్తి సాగుతో.. రైతులు అనారోగ్యం పాలు...

పక్షవాతంతో పలుగ్రామాల్లో మంచం పట్టిన రైతన్నలు..

మోతాదుకు మించి క్రిమిసంహారక మందుల పిచికారి చేసినట్టు వ్యవసాయ శాస్త్రవేత్త వెల్లడి..

అప్పుల ఊబిలోకి రైతులను దించారని ఆర్గనైజర్ల పైన అన్వేష్ రెడ్డి ఆగ్రహం..

తెలంగాణ రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ అన్వేష్ రెడ్డి ...

ములుగు జిల్లా క్రైమ్(వెంకటాపురం)ప్రభాత వార్త :

ఎండనక.. వాననక.. ఆరుగాలం చెమటోడ్చి బాండ్ మొక్కజొన్న సాగు చేస్తే దిగుబడి రాక దిగులు పడుతున్న గిరిజన రైతన్నల గోసను ఎట్టకేలకు రాష్ట్ర ప్రభుత్వం గుర్తించింది.వరుస విచారణలతో మొక్కజొన్న సాగుతో నష్టపోయిన రైతులకు భరోసా కల్పించే విధంగా ప్రభుత్వం, అధికార యంత్రాంగం అండగా నిలుస్తోంది.కార్పోరేట్ సంస్థలు ఏజెన్సీ ప్రాంతంలో చేస్తున్న కన్నింగ్ పై క్షేత్రస్థాయిలో విచారణ వేగవంతం చేసింది.వాజేడు వెంకటాపురం మండలాలలో విదేశీ కార్పొరేట్ సంస్థల కమర్షియల్ దందాపై సాక్షాత్తు ముఖ్యమంత్రే ఆరా తీస్తున్నాడంటే,ఏజెన్సీ ప్రాంతంలో మొక్కజొన్న విత్తన కంపెనీల దందాలు ఏ స్థాయిలో ఉన్నాయో అర్థం చేసుకోవచ్చు.

# నో ఫీజ్... నో ఎగ్జామ్స్..!

మొదటిపేజీ తరువాయి

విద్యార్థుల చదువు విషయమై మొబైల్‌ఫోన్‌లలో క్లాసుల వారీగా గ్రూపులు తయారుచేసి అందులో వారి విద్యాభ్యాసానికి ఇచ్చే సూచనలకంటే ఎక్కువగా వారి నుంచి ఫీజు వసూలు చేసేందుకు మాత్రమే ఉపయోగిస్తుండడం, తల్లిదండ్రుల మొబైల్ ఫోన్లకు మెసేజ్‌లు పంపిస్తుండడంతోపాటు క్లాసులలో అడుగుపెట్టిన వెంటనే నిలదీసి మందలిస్తున్న సంఘటనలతో విద్యార్థులు తీవ్ర మానసిక ఒత్తిడికి లోనవుతున్నారు. ఇలాంటి సంఘటనలు జిల్లాలోని పలు ప్రైవేటు పాఠశాలల్లో నెలకొంటున్నాయనే ఆరోపణలు ఉన్నాయి. కాగా, జనగామ జిల్లాకేంద్రంలోని స్థానిక సాన్‌మారియా ప్రైవేటు పాఠశాలలో చివరిదఫా ఫీజు చెల్లించడానికి ఇంకా నెల గడువు ఉన్నప్పటికీ పాఠశాలలో కేవలం ఫీజుల వసూలు కోసమే అన్నట్లుగా నిర్వహిస్తున్నట్లుగా పరీక్షలు నిర్వహిస్తూ సమయానికి పూర్తి ఫీజు కట్టలేదని తోటి విద్యార్థులతో పరీక్ష రాయించకుండా తనతో పాటు మరో ఇద్దరిని పక్కన డైనింగ్ హాల్లో కూర్చోపెట్టారని సదరు పాఠశాలకు చెందిన 5వ తరగతి విద్యార్థితోపాటు తల్లితండ్రులు ఆవేదన వ్యక్తం చేశారు. అధిక మొత్తంలో ఫీజులు వసూలు చేస్తున్నప్పటికి నాణ్యమైన విద్యను అందించడంలో యాజమాన్యం వైఫల్యం చెందిందని విద్యార్థుల తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. పాఠశాల యాజమాన్యం విద్యార్థులతో పరీక్షలు రాయించకుండా కేవలం ఫీజుల గురించి ఒత్తిడికి గురిచేస్తూ వారి మనోవేదనకు కారణం అవుతున్నారని, మూడు వంతుల ఫీజు చెల్లించినప్పటికీ ఉద్దేశపూర్వకంగా విద్యార్థులపై ఒత్తిడి కలిగిస్తున్నారని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. కాగా, మేడ్చల్ పట్టణంలోని ఓ స్కూల్‌లో పదవ తరగతి చదువుతున్న విద్యార్థినిని ప్రిన్సిపాల ఉదయం ఫీజు విషయంపై తోటి విద్యార్థినుల ఎదుట దూషించడంతో మనస్తాపం చెందిన విద్యార్థిని ఇంటికి వచ్చి ఆత్మహత్యకు యత్నించిందని, ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందిందని, ప్రైవేటు పాఠశాలల్లో ఫీజుల వేధింపులు ఎక్కువయ్యాయని చెప్పేందుకు ఈఘటన ఉదాహరణగా నిలుస్తుంది.

### విద్యార్థులను వేధిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి..:

పరీక్షల సమయంలో ఫీజుల పేరిట విద్యార్థులను వేధిస్తున్న స్కూల్ నిర్వాహకులపై ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలి. కార్పొరేట్, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలల్లోని ఇలాంటి ఘటనలు తరుచూ జరుగుతున్నప్పటికీ జిల్లా అధికారులు మాత్రం చూసీ చూడనట్లుగా వ్యవహరించడం సరికాదని, ఫీజులను అడ్డుపెట్టుకుని విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడటం వారికి పరిపాటిగా మారుతుందని, ఇప్పటికైనా జిల్లా విద్యాశాఖ అధికారులు ఫీజుల విషయమై విద్యార్థులను వేధించే పాఠశాల యాజమాన్యాలపట్ల చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

# ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదు..

మొదటిపేజీ తరువాయి

### విదేశి కంపెనీల విత్తనోత్పత్తి సాగు ఏజెన్సీ చట్టాలకు విరుద్ధం...

### తెలంగాణ రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ అన్వేష్ రెడ్డి ...

తెలంగాణ రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ అన్వేష్ రెడ్డి,కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు నల్లమల్ల వెంకటేశ్వరరావు,వ్యవసాయ శాస్త్ర వేత్త రామాంజనేయులు,పబ్లిక్ పాలసీ ఎక్స్ పర్ట్ డాక్టర్ దొంతి నర్సింహారెడ్డి ములుగు జిల్లా వెంకటాపురం మండలం ఒంటిమామిడి,చిరుతపల్లి,వాజేడు మండలంలో బిజినేపల్లి గ్రామాల్లో రైతులతో కలిసి మొక్కజొన్న సాగు చేసిన వ్యవసాయ క్షేత్రాలలో శుక్రవారం పర్యటించారు.మొక్కజొన్న సాగు రైతులతో మాట్లాడి అనేక సమస్యలు తెలుసుకుని,విస్మయపరిచే సమాచారం సేకరించారు.పక్షవాతానికి గురైన మొక్కజొన్న రైతు కూలీలను పరామర్శించారు.

### ఏజెన్సీ చట్టాలకు విరుద్ధంగా మొక్కజొన్న విత్తనోత్పత్తి జరుగుతుంటే వ్యవసాయ

### అధికారులు నిద్రపోతున్నారా...

వ్యవసాయ అధికారులతో వెంకటాపురం మండల కేంద్రంలోని ప్రభుత్వ విశ్రాంతి భవనంలో సమావేశం అయ్యారు. అనుమతులు లేని కంపెనీలు వ్యవసాయం పేరుతో మోసాలకు తెగబడుతుంటే ఏమి చేస్తూన్నారని అధికారుల పైన మండిపడ్డారు. రైతుల పక్షాన నిలబడే ప్రభుత్వానికి చెడ్డ పేరు తేవద్దని ఆన్నారు.బహుళజాతి మొక్కజొన్న సేద్యం వలన రైతులు ఆర్థికంగా,తీవ్ర అస్వస్థతకు గురవుతున్నట్టు మాజీ వ్యవసాయ శాస్త్రవేత్త రామాంజనేయులు ఈ సందర్భంగా విచారం వ్యక్తం చేసారు.రాష్ట్ర ప్రభుత్వ అనుమతులు లేకుండా విదేశి విత్తనోత్పత్తి కంపెనీలు ఏజెన్సీ చట్టాలకు విరుద్దంగా సాగు చేస్తుండడంపై అన్వేష్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.రైతులతో విత్తనోత్పత్తి కంపెనీలు ఎటువంటి ఒప్పందాలు చేయకుండా మొక్కజొన్న సాగు చేపించడం నేరం అన్నారు.

### అప్పుల పేరుతో రైతులను వేధిస్తున్న ఆర్గనైజర్లు...

అప్పుల పేరుతో ఆర్గనైజర్లు రైతులను వేధిస్తున్నట్టు తమ దృష్టికి వచ్చిందని అన్వేష్ రెడ్డి ఆన్నారు. రైతులను వేదిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.ఖాతాబుక్ లో ఎరువులు, పురుగుమందుల వివరాలు రాసి, వాటి ధర రాయకపోవడం,జిఎస్టి బిల్ ఇవ్వక పోవడంలో ఆంతర్యం ఏమిటని మీడియా ముఖంగా ప్రశ్నించారు.విత్తనోత్పత్తి కంపెనీలు ఏవైనా నిబంధనల ప్రకారం రైతులతో అగ్రిమెంట్స్ చేయించు కోవాలని పేర్కొన్నారు. నష్టపోయిన రైతులకు కంపెనీలు, ఆర్గనయిజర్లు నష్టపరిహారం చెల్లించాలని అన్నారు. రైతు కూలీల ఆరోగ్యం పైన తీవ్ర ప్రభావం చూపిస్తున్న బాండ్ మొక్కజొన్న పైన జన్యు మార్పిడి లక్షణాలు



ఉన్నట్టుగా అనుమానాలు వారు వ్యక్తం చేసారు.

### ఆర్గనైజర్లకు మంత్రి అండదండలు...

### అనే ఆరోపణలు అవాస్తవం...

### బ్రాండ్ మొక్కజొన్న విత్తన ఉత్పత్తి దందాలో

ఆరితేరిన ఓ ఆర్గనైజర్ తన బండారం బయటపడడంతో ఈ గండం నుండి గట్టెక్కాలని గత కొంతకాలంగా వ్యవసాయ శాఖ మంత్రి మా వాడే అంటూ చేసుకున్న పుకార్లకు తెరపడింది. ఏజెన్సీ చట్టాలకు విరుద్ధంగా,విత్తనోత్పత్తి చట్టాలకు వ్యతిరేకంగా ఎంతటి వారు ఉన్న ఉపేక్షించేది లేదని తెలంగాణ రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ అవినాష్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు ఆర్గనైజర్ల గుండెల్లో రైళ్లు పరిగెట్టిస్తున్నాయి. వ్యవసాయ మంత్రి అండదండలు మొక్కజొన్న విత్తన కంపెనీల ఆర్గనైజర్లకు ఉన్నట్టు వస్తున్న ఆరోపణల్లో ఎటువంటి వాస్తవం లేదని అన్వేష్ రెడ్డి కొట్టి పారేశారు.వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అదేశాలతోనే రైతుల దగ్గరకు వచినట్టు తెలిపారు.వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్లకు కట్టబెట్టేందుకు కేంద్రం కుట్ర చేస్తోంది అని ఆయన ఆరోపించారు.క్షేత్ర స్థాయి పరిశీలనలో విస్తుపోయే నిజాలు వెలుగు చూసి నట్టు అన్వేష్ రెడ్డి తెలియజేశారు.కంపెనీ ఆర్గనైజర్లను అడ్డు పెట్టుకొని కంపెనీలు ఏజెన్సీ ప్రాంతంలో అరాచకం సృష్టిస్తూ ఉన్నాయని ఆన్నారు.

### విస్తూపోయే నిజాలతో ప్రభుత్వానికి నివేదిక...

తమ పంట పొలాల్లోనే, తామే దినసరి కూలీలుగా మారి అప్పులఊబిలోకి కురుకు పోయిన రైతుల దుర్భర పరిస్థితి పై విస్తూపోయే నిజాలతో ప్రభుత్వానికి నివేదిక అందజేయనున్నారు.ఏజెన్సీ చట్టాల విరుద్ధంగా జరిగిన ఈ వ్యవహారంలో అప్పుల ఊబిలో చిక్కి,ఆరోగ్యం పాలైన రైతులకు ఆర్గనైజర్ నుండి రుణ విముక్తి కలిగేలా చేస్తామని అన్నారు.తెల్లకాగితాలపై మితిమీరిన మిత్తితో చిత్తయిన గిరిజన రైతుల పరిస్థితి కళ్ళముందే చూసి చలించిపోయిన అన్వేష్ రెడ్డి ఏజెన్సీ చట్టాలకు విరుద్ధంగా సాగిన ఈ దందాలో ముఖ్య భూమిక పోషించిన ఆర్గనైజర్ల పై క్రిమినల్ చర్యలు తప్పవని మీడియా తో అన్నారు.





# ఖానాపురంలో ఘోర రోడ్డు ప్రమాదం

**ఖానాపురం, మార్చి 13, ప్రభాతవార్త**

మండలంలోని హెచ్‌పి పెట్రోల్ బంక్ సమీపంలో కారు బోల్తాపడి ఇరువురు వ్యక్తులు మృతిచెందిన సంఘటన గురువారం చోటుచేసుకుంది. స్థానికులు, ఎస్ఐ రఘుపతి తెలిపిన వివరాల ప్రకారం వరంగల్ జిల్లా ఖాలావరంగల్‌కు చెందిన ఐదుగురు వ్యక్తులు మహబూబాబాద్ జిల్లా కురవిలో ఓ ఫంక్షన్‌కు హాజరై తిరిగి వస్తున్న క్రమంలో కారు అదుపుతప్పి డివైడర్‌కు డీకొట్టడంతో కారులో ప్రయాణిస్తున్న ఐదుగురు వ్యక్తులలో ఏసిరెడ్డి యశోద(86) బాలుగోడ్డు మాణిక్యమ్మ(80) ప్రమాదస్థలంలో మరణించగా మిగతా వ్యక్తులను స్వల్ప గాయాలు కాగా వీరందరిని నర్సంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరళించారు. ఖానాపురం ఎస్ఐ రఘుపతి జరిగిన సంఘటనపై విచారణ నిమిత్తం కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

# కులమతాలకు అతీతంగా హోళి



మొదటిపేజీ తరువాయి

అంతేగాకుండా స్నేహితులతో కలసి తమతమ గ్రామాల్లో తిరుగుతూ హోళి శుభాకాంక్షలు తెలుపుతూ రంగులు చల్లుకొని ఆనందంగా గడుపుతారు. పూర్వకాలంలో హిరణ్యకశ్యపుని సోదరి హోలిక ప్రహ్లాదుని చంపబోయి తాను దహనమవడంతో ఆ రాక్షసి చనిపోయిన రోజునే హోళి పర్వదినాన్ని జరుపుకుంటారని నానుడి. ప్రతియేటా మార్చి నెలలో హోళి సంబరాలు జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుంది.

### హోళి వేడుకలకు ప్రత్యేకమైంది మొదుగుచెట్టు:

మహబూబాబాద్ జిల్లాలోని అనంతారంలో విరబూసిన మొదుగుపువ్వు వార్త కెమెరాకు చిక్కింది. నాటి నుండి నేటి వరకు హోళి వేడుకల్లో మొదుగుచెట్టుకు పూసిన పువ్వును రెండు, మూడు రోజుల ముందుగా తీసుకొచ్చి వాటిని కుండలో ఉడకబెట్టగా ఆ పువ్వుల నుండి వచ్చిన రసాన్ని రంగుగా మార్చి బాటిళ్లలో నింపి ఒకరిపై ఒకరు చల్లుకుంటారు. ఈ పువ్వుల ద్వారా తయారైన రంగుతో ఎలాంటి అపాయం ఉండదని పూర్వీకులు చెబుతుంటారు. నేడు హోళి పండగ సందర్భంగా ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలకు తావులేకుండా సంతోషంగా జరుపుకోవాలని ప్రజలు ఆకాంక్షిస్తున్నారు.

# సీనియర్ కార్యకర్త మృతి పార్టీకితీరని లోటు

## ఎమ్మెల్యే కడియం శ్రీహరి



**రఘునాథపల్లి, మార్చి13 ప్రభాతవార్త :**

రఘునాథపల్లి మండలం నిడిగొండ గ్రామానికి చెందిన సీనియర్ నాయకుడు సింగిల్‌విండో డైరెక్టర్ లింగాలజోగారెడ్డి అనారోగ్యంతో మృతి చెందడంతో గురువారం ఆయన మృతదేహానికి ఎమ్మెల్యే కడియం శ్రీహరి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ రాంబాబు పూలమాలవేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కోసం నాలుగు దశాబ్దాలపాటు పార్టీకోసం పనిచేసిన నాయకుడు లింగాల జోగారెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో స్టేషన్‌ఘన్పూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య. కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి సింగపురం ఇందిర తనయుడు ఇమ్మానియేల్ రాజు, మాజీ ఎంపీపీ వై.కుమార్ గౌడ్, లింగాల విష్ణువర్ధన్‌రెడ్డి, గ్రామశాఖ అధ్యక్షులు అబ్బాస్ లింగాల జగదీశ్ చందర్‌రెడ్డి, మేకలనరేందర్, గంగిడి నరసింహారెడ్డి, మండలకాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోళ్లరవి గౌడ్, గాదే మహేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మార్పీఎస్ దీక్షలకు ముస్లింల సంపూర్ణ మద్దతు

**-వర్గీకరణ అయ్యేవరకు నియామకాలు నిలిపివేయాలి**

**- ముస్లిం హక్కుల పోరాట సమితి జిల్లా ఉపాధ్యక్షులు అమీన్**

**-రేవంత్ రెడ్డి నియామకాలను ఆపే వరకు ఉద్యమం ఆగదు**

**-ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు బెల్లంపల్లి సురేష్ మాదిగ**

మహాదేవపూర్, మార్చి 13, ప్రభాతవార్త:



మహాదేవపూర్‌ళమండల కేంద్రంలో 3వ రోజు ఎమ్మార్పీఎస్ చేస్తున్న నిరాహార దీక్షలలో ముస్లిం హక్కుల పోరాట సమితి నాయకులు పాల్గొని నిరసన పోరాటానికి సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా శిభిరంలో ముస్లిం హక్కుల పోరాట సమితి జిల్లా ఉపాధ్యక్షులు అమీన్ మాట్లాడుతూ.. ఎస్సీ వర్గీకరణ 59 కులాలకు సమన్యాయం జరిగే వరకు నియామకాలు ఆపి వర్గీకరణను సంపూర్ణంగా అమలు పరిచి నియామకాలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. మాదిగలు గత 30 సంవత్సరాలుగా ఉద్యమాలు చేసి ఫలితాలు దక్కకపోవడం చాలా దుర్మార్గమైన చర్య అని, ఇప్పటికైనా రాష్ట్ర ముఖ్యమంత్రి వర్గీకరణపై పునఃసమీక్షి ంచి నియామకాలను నిలిపి వేయాలని ముస్లిం హక్కుల పోరాట సమితి జిల్లా ఉపాధ్యక్షులు అమీన్ డిమాండ్ చేశారు. అదేవిధంగా ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు బెల్లంపల్లి సురేష్ మాదిగ మాట్లాడుతూ.. మాదిగల చిరకాల వాంఛ వర్గీకరణ ఆ వర్గీకరణ ఫలితాలు దక్కకుండా కేవలం మాల సామాజిక వర్గానికి తలవంచి వారి యొక్క మెప్పుకోసం ఉన్నతమైన పోస్టులను భర్తీ చేయడం, తద్వారా మాలవర్గ నాయకులకు మేలు చేసే విధంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం పూనుకున్నదని, ఈ ధోరణి మానుకొని వర్గీకరణ అమలు చేసిన తర్వాతనే నియామకాలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ముస్లిం హక్కుల పోరాట సమితి మండల అధ్యక్షులు ముజ్జు, మండల ఉపాధ్యక్షులు అహ్మద్, మండల కోశాధికారి ఖమర్ పాషా , మాదిగ యువసేన మండల అధ్యక్షుడు మంతెన రవితేజ మాదిగ, ఎమ్మార్పీఎస్ నాయకులు వేమునూరి జక్కయ్య , చకినారపు చందు, కన్నూరి గట్టయ్య, బెల్లంపల్లి మల్లేష్, మోతే సమ్మయ్య, నేరెళ్ల జయకర్, లింగాల ప్రభు, కుమార్ తదితరులు పాల్గొన్నారు.




## ఇంటర్ పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేసిన ఫ్లయింగ్ స్క్వాడ్ బృందం

మహాదేవపూర్, మార్చి 13, ప్రభాతవార్త:

మండలంలోని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ ప్రథమ సంవత్సర వార్షిక పరీక్షలు గణితం, జంతు శాస్త్రం మరియు చరిత్ర పరీక్షకు జనరల్ విద్యార్థిని విద్యార్థులు 100మరియు ఒకేషనల్ 40 విద్యార్థిని, విద్యార్థులు హాజరయ్యారు. కాగా 6 విద్యార్థిని, విద్యార్థులు పరీక్షకు హాజరు కాలేదు. ఇట్టి పరీక్షా కేంద్రాన్ని ఫ్లయింగ్ స్క్వాడ్ బాల్ నాయక్ బృందం తనిఖీలు చేశారు. ఎలాంటి మాల్ ప్రాక్టీస్ కేసులు బుక్ కాలేదని పరీక్ష కేంద్రం చీఫ్ సూపరిండెంట్ చంద్రపలకల ప్రసాద్, డిపార్ట్మెంటల్ అధికారి బుర్ర రాజాబాబు తెలిపారు.

## ఇసుక లారీలు సమయపాలన పాటించాలి

**ఎమ్మార్పీఎస్ కాటారం మండల అధ్యక్షుడు మంతెన చిరంజీవి మాదిగ**

కాటారం, మార్చి 13, ప్రభాతవార్త:



మహాదేవపూర్ మండలంలోని ఇసుక క్వారీల నుండి నిత్యం వందల సంఖ్యలో వస్తున్న ఇసుక లారీలు సమయపాలన పాటించేలా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని కాటారం ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు మంతెన చిరంజీవి మాదిగ ఓ ప్రకటన ద్వారా కోరారు. ఇసుక లారీలు వెళ్లేటప్పుడు సమయపాలన లేకపోవడంతో లారీల డ్రైవర్లు ఇష్టారాజ్యంగా వస్తున్నారని తద్వార ప్రమాదాలు చోటు చేసుకునే అవకాశాలు ఉన్నాయని వెల్లడించారు. ముఖ్యంగా ఇసుక లారీల వల్ల పాఠశాలలు, కాలేజీలు, ఉద్యోగాలకు వెళ్లే విద్యార్థులు, ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ఉదయం 7 గంటల ప్రాంతం నుండి 10 గంటల వరకు మరల సాయంత్రం వేళల్లో ఇసుక లారీలు నడవకుండా ఉండేలా ఓ సమయాన్ని కేటాయించేలా సంబంధిత అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని కోరారు.

## విద్యార్థులే ఉపాధ్యాయులు అయినా వేళ

**-ఎస్ఎస్ విఎం స్కూల్లో సెల్ఫ్ గవర్నమెంట్ డే సెలబ్రేషన్స్**

మహాదేవపూర్, మార్చి 13, ప్రభాతవార్త:



జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం సూరారంలోని ఎస్ఎస్ విఎం ఇంగ్లీష్ మీడియం ప్రైవేట్ స్కూల్లో గురువారం సెల్ఫ్ గవర్నమెంట్ డే సెలబ్రేషన్ జరిపారు. విద్యార్థులే టీచర్స్ అయి స్టూడెంట్స్ కి పాఠాలు చెప్పారు. తమ తోటి విద్యార్థులే టీచర్ గా వచ్చి పాఠాలు చెప్పడంతో పిల్లలు ఆనందంతో కేరింతలు కొట్టారు. బుద్ధిగా పాఠాలు విని ఆనందించారు. పాఠశాల హెచ్ఎం గా వ్యవహరించిన వడ్లకొండ ప్రణోజ్ఞ ప్రతి క్లాస్ ని పర్యవేక్షి ంచి స్టూడెంట్స్ ను ఉత్తేజపరిచారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ సుభాష్ చంద్రబోస్ మాట్లాడుతూ..సెల్ఫ్ గవర్నమెంట్ డే నిర్వహణ వల్ల విద్యార్థులలో కాన్ఫిడెంట్ లెవెల్స్ పెరుగుతాయని అన్నారు. విద్యార్థులకు టీచర్స్ పాఠాలు బోధించే సమయంలో ఎదురయ్యే సమస్యలు టీచర్స్ గా వ్యవహరించిన విద్యార్థులు నేర్చుకున్నారని అన్నారు. కార్యక్రమానంతరం ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు టీచర్స్ బహుమతి ప్రధానం చేశారు. కార్యక్రమంలో హెచ్ఎం శ్రీలత, టీచర్స్, విద్యార్థులు పాల్గొన్నారు.

## భారత్ పెట్రోల్ బంక్ ఆధ్వర్యంలో కస్టమర్లకు బహుమతుల ప్రధానం

ముఖ్య అతిథిగా హాజరైన మహాదేవపూర్ సిఐ రామచందర్ రావు

మహాదేవపూర్, మార్చి 13, ప్రభాతవార్త:




మహాదేవపూర్ మండల కేంద్రంలోని భారత్ పెట్రోల్ బంక్ ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ఫ్యూలింగ్ మహా ఉత్సవ్ కార్యక్రమంలో భాగంగా డ్రా ద్వారా ఎంపికైన పదిమంది కస్టమర్లకు బహుమతులను మహాదేవపూర్ సీఐ రామ్ చందర్ రావు చేతులమీద పంపిణి చేశారు. ఈకార్యక్రమంలో బిపిసి ఎల్ డీలర్ చల్లా తిరుపతి రెడ్డి, బంకు మేనేజర్ కిరణ్, సిబ్బంది, కస్టమర్లు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణ జాయింట్ యాక్షన్ కమిటీ నియామకం

**మంథని నియోజకవర్గం కన్వీనర్‌గా బొడ్డు సదానందం**

కాటారం, మార్చి 13, ప్రభాతవార్త:



ఎస్సీ వర్గీకరణ జాయింట్ యాక్షన్ కమిటీ జయశంకర్ భూపాలపల్లి జిల్లా మంథని నియోజకవర్గం కన్వీనర్ గా కాటారం మండలకేంద్రానికి చెందిన బొడ్డు సదానందం నియమితులైనట్లు ప్రకటనలో పేర్కొన్నారు. ఈ మేరకు ఎస్సీ వర్గీకరణ జాయింట్ యాక్షన్ కమిటీ జాతీయ చైర్మన్ డాక్టర్ మామిడి సుదర్శన్, రాష్ట్ర చైర్మన్ పులిగిల్ల బాలయ్య ల ఆదేశాల మేరకు నియామకపు ఉత్తర్వులను జారీ చేసినట్లు రాష్ట్ర వైస్ చైర్మన్ నత్తి కొర్నెల్ తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా నియమితులైన బొడ్డు సదానందం మాట్లాడుతూ..30 సంవత్సరాల సుదీర్ఘ పోరాట ఫలితంగా ఎస్సీ వర్గీకరణ అమలుకై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును కేంద్ర, రాష్ట్రాల ప్రభుత్వాలు అమలు చేయుటకై దశలవారీగా ఉద్యమాలు చేస్తూ, కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవడానికై జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని ఎస్సీ సోదరులందరినీ సంఘటితం చేస్తానని తెలిపారు. తన నియామకానికి సహకరించిన ఎస్సీ వర్గీకరణ జాయింట్ యాక్షన్ కమిటీ జాతీయ, రాష్ట్ర నేతలకు బొడ్డు సదానందం కృతజ్ఞతలు తెలిపారు.

## ఎల్ఆర్ఎస్ అవగాహన సమావేశం

కాటారం, మార్చి 13, ప్రభాతవార్త:



జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం కాటారం మండలం మండల పరిషత్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో కాటారం గ్రామపంచాయతీకి సంబంధించిన ఎల్ఆర్ఎస్ దరఖాస్తుదారులకు గురువారం సమావేశం ఏర్పాటు చేసి అవగాహన కల్పించినట్లు మండల పంచాయతీ అధికారి పిల్లి వీరస్వామి తెలిపారు. ప్రభుత్వ నిబంధనలు, సూచనలు తెలపడం జరిగిందాన్నారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి పి. వీరస్వామి , టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ సునీల్, పంచాయతీ కార్యదర్శి శఫీుర్ ఖాన్, ఇతర గ్రామపంచాయతీ కార్యదర్శులు, ఎల్ఆర్ఎస్ దరఖాస్తుదారులు పాల్గొన్నారు.

## హోలీ పండుగ ప్రేమకు సమానత్వానికి ప్రతీక

కేంబ్రిడ్జిలో ముందస్తు హోలీ సంబరాలు

కాటారం, మార్చి 13, ప్రభాతవార్త:



కాటారం మండల కేంద్రంలోని న్యూకేం బ్రిడ్జి హైస్కూల్లో గురువారం ముందస్తు హోలీ వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులు పాఠశాలలో రంగురంగుల కలర్స్ పూసుకొని సంబరాలు నిర్వహించారు ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ అన్నమనేని సాయివాణి, ప్రిన్సిపాల్ అన్నమనేని పృథ్వీధర్ రావులు మాట్లాడుతూ..హోలీ పండుగ ప్రేమకు, సమానత్వానికి ప్రతీకని, రంగుల పండుగ సమాజంలో ఐక్యతను పెంపొందించేలా మారాలని, హోలీ పండుగను ఆనందంగా, భద్రతతో, సంప్రదాయాలను పాటిస్తూ జరుపుకోవాలని సూచించారు. కార్యక్రమంలో బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# పైకం ఇస్తేనే పారిశుద్ధం?

## లేదంటే చెత్త వేసేదాక ఆగరు

## ఇదీ పరకాల పారిశుద్ధం తీరు

## పురపాలకం వేతనాలు ఇవ్వకనా?

*( పరకాల ప్రభాత వార్త)*

పరకాల పురపాలక సంఘం పరిధిలో పారిశుద్ధం వ్యవస్థ అస్తవ్యస్తంగా మారింది. తెల్లవారు జామున చెత్త సేకరణకు వస్తాయి. గృహాలలో రహదారుల్లోని చెత్తను ట్రాక్టర్ లో తీసుకుపోతారు. గృహాల వారిగా చెత్త సేకరణ కోసం చెత్త ఆటోలు వస్తాయి. వాటిలో ఇళ్ళలో నిలువ చేసి పెట్టిన మహిళలు ఆటోలో వేస్తూంటారు. అవి కూడా రోజులకు ఒకసారి మాత్రమే వస్తాయని పలు వీధులకు చెందిన మహిళలు చెబుతున్నారు. ఇదిలా ఉంటే కిరాణ, హోటళ్ళు, ఆస్పత్రులు లాంటి కేంద్రాల వద్దకు 11 గంటలకు ఒకసారి తిరిగి సాయంత్రం 5 6 గంటలకు చెత్త ట్రాక్టర్ రావల్సి ంది. అయితే ఈ పద్ధతి ఆచరణలో పెట్టడంలో బాధ్యత వహించడం లేదని వ్యాపారస్తులు ఆరోపిస్తున్నారు. వొచ్చిన ట్రాక్టర్ చెత్త మొత్తం వేసేదాకా ఆగదని, డబ్బులు ఇచ్చే వ్యాపారులకైతే సిబ్బంది షాపులకే వెళ్లి చెత్తను తీసుకువచ్చి ట్రాక్టర్ లో వేస్తూంటారు. హోటళ్లలో, బేకరీలలో నాలుగైదు బస్తాల చెత్త తయారవుతుంది. వాళ్ళు ఒక్కటొక్కటిగా తీసుకువచ్చి వేస్తుంటే ట్రాక్టర్ నిండింది అంటూ వెళ్లిపోతున్నారని హోటల్ నిర్వాహకులు అంటున్నారు. పైకం ఇస్తే సరి, మొత్తం చెత్త వేసేదాకా ఆగుతారట. అయితే పారిశుద్ధం సిబ్బందికి పురపాలక సంఘం వేతనాలు ఇవ్వకనా? అనే సందేహాలను వ్యాపారులు వ్యక్తం చేస్తున్నారు. రోడ్డు ప్రక్కన వేస్తే హెచ్చరిస్తున్నారని వ్యాపారులు చెబుతున్నారు. రోడ్డు ప్రక్కన అమర్చిన చెత్త డబ్బాలలో హోటల్, బేకరి నిర్వాకుల్లాంటి వాళ్ళు వాటిలో చెత్త వేస్తే తిరిగి ఆ చెత్తను ఆయా షాపులను గుర్తించి షాపు ముందు పడేసిన ఉదంతాలు ఉన్నాయని వ్యాపారస్తులంటున్నారు. కాగా చెత్త సేకరణ స్వచ్ఛ భారత్ లో ఆరంభ శూరత్వంగా మారిపోయిందని పురజనులు పేర్కొంటున్నారు.



## మార్చ్ 17 న కాకతీయ యూనివర్సిటీలో నిర్వహించే రాష్ట్ర సదస్సును విజయవంతం చేయండి

# కేయూ PDSU కార్యవర్గం

*మార్చి 13, ప్రభాతవార్త బాలసముద్రం :*

గురువారం కాకతీయ యూనివర్సిటీపరిపాలన భవనం ముందు పి డి ఎస్ యు (ప్రగతిశీల ప్రజాస్వామ్యం విద్యార్థి సంఘం) కాకతీయ యూనివర్సిటీ కార్యవర్గం ఆధ్వర్యంలో యూజీసీ నూతన సంస్కరణలు రాష్ట్ర ప్రభుత్వ యూనివర్సిటీల భవిష్యత్తు పై రాష్ట్ర సదస్సు పోస్టర్ని ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన కాకతీయ యూనివర్సిటీ రిజిస్టర్ ప్రొఫెసర్ రామచంద్రం సార్ మాట్లాడుతూ యు జి సి నూతన నిబంధనలు రాష్ట్ర ప్రభుత్వ యూనివర్సిటీల స్వయం ప్రతిపత్తిని దెబ్బతీసే విధంగా ఉన్నాయన్నారు. ప్రభుత్వ యూనివర్సిటీలలో ఎక్కువగా పేద, వెనుకబడిన ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థులేనని వారికి ఉన్నత విద్యను దూరం చేయడం సరికాదన్నారు. రాష్ట్ర ప్రభుత్వాల యూనివర్సిటీ లపై కేంద్రం విసి నియామకాల్లో జోక్యం చేసుకోవడం అంటే నేరుగా పరిపాలన వ్యవహారాల్లో జోక్యం చేసుకోవడమేనని అన్నారు. ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని యూనివర్సిటీల స్వయం ప్రతిపత్తిని కాపాడాలని అన్నారు. యూనివర్సిటీలు స్వయంప్రతిపతి కలిగి ఉండటం వల్ల స్థానిక విద్యార్థుల అవసరాలు సమస్యలు పరిష్కరించి విద్యారంగాన్ని అభివృద్ధి చేసుకోవడం వీలుగా ఉంటుందన్నారు. అనంతరం పి డి ఎస్ యు నాయకులు సూత్రపు అనిల్ మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వ పరిధిలోని యూనివర్సిటీలపై (యూజీసీ ) యూనివర్సిటీ గ్రాంట్స్ కమీషన్ మార్గదర్శకాల పేరుతో పెత్తనం చేయాలని చూస్తుందన్నారు. అలాగే అనేక విద్యార్థి వ్యతిరేక సంస్కరణలు తీసుకొస్తుంది అన్నారు. ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం ఆధీనంలో ఉన్న సెంట్రల్ యూనివర్సిటీలో జాతీయ విద్యా పరిశోధనలో బిజెపి భావజాలం కలిగిన వారిని మాత్రమే వీసీలు గా విభాగాధిపతులుగా ప్రొఫెసర్లుగా నియమిస్తుందన్నారు. ఇలానే యూజీసీ నిబంధనల పేరుతో రాష్ట్ర ప్రభుత్వ యూనివర్సిటీలను ఆధీనంలో పెట్టుకొని విద్యా వ్యవస్థకు సంబంధం లేని వ్యక్తులను వీసీలుగా నియమించే కుట్రలు చేస్తుందన్నారు. తద్వారా ప్రభుత్వ యూనివర్సిటీలను నిర్వీర్యం చేసే కుట్ర జరుగుతుందన్నారు. నూతన జాతీయ విద్యా విధానం 2020 పేరుతో విద్యారంగాన్ని కాషాయకరిస్తూ అశాస్త్రీయత భావజాలం వైపు తీసుకెళ్తుందన్నారు. అంతేకాకుండా విచ్చలవిడిగా అనుమతులు ఇస్తూ ప్రైవేట్, విదేశీ లీవిది యూనివర్సిటీలను తీసుకొస్తుందన్నారు. దీని ద్వారా పేద వర్గాల కు విద్య అందని ద్రాక్షల మారే అవకాశం ఉందన్నారు. బిజెపి తీసుకొచ్చిన విద్యార్థి వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ యుజిసి నిబంధనలు అడ్డం పెట్టుకొని రాష్ట్ర ప్రభుత్వ హక్కులను కాలరాస్తూ రాష్ట్ర ప్రభుత్వంయూనివర్సిటీ లపై కేంద్ర ప్రభుత్వం పెత్తనం చేయాలని చూడటాన్ని వ్యతిరేకిస్తూ మార్చ్ 17 న కాకతీయ యూనివర్సిటీలో నిర్వహించే సదస్సు ను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో హనంకొండ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వంశీకృష్ణ, రాచకొండ రంజిత్, యూనివర్సిటీ అధ్యక్ష కార్యదర్శులు పవన్ కళ్యాణ్, విజయ్ పాల్గొన్నారు.



## జిల్లాను ప్రథమ స్థానంలో నిలపాలి....

# కలెక్టర్ ప్రావీణ్య

*ప్ర్యభాతవార్త సుబేదారి:*

ఇంటర్మీడియట్ , పదో తరగతి వార్షిక పరీక్షలలో జిల్లాను ప్రథమ స్థానంలో నిలపాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు. గురువారం హనుమకొండ హంటర్ రోడ్డు లో ఉన్న తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల, కళాశాల(ధర్మసాగర్)ను జిల్లా కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా ఇంటర్మీడియట్ పరీక్షలు ఎలా రాస్తున్నారు, నీట్, ఎంసెట్ లకు దరఖాస్తు చేశారా అని కలెక్టర్ జూనియర్ కళాశాల విద్యార్థినులను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా ఎనిమిది, తొమ్మిది, పదో తరగతి క్లాసురూములకు వెళ్లి విద్యార్థునులతో కలెక్టర్ మాట్లాడారు. వార్షిక పరీక్షల సన్నద్ధత గురించి విద్యార్థినులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. గ్రంథాలయాన్ని సందర్శించిన కలెక్టర్ అందులో ఉన్న వివిధ పోటీ పరీక్షలకు సంబంధించిన పుస్తకాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఎంసెట్, నీట్ పరీక్షల పుస్తకాలను కళాశాల విద్యార్థినులకు కలెక్టర్ అందజేశారు. వంట గది, స్టోర్ రూమ్ లను కలెక్టర్ తనిఖీ చేశారు. విద్యార్థినులకు వండిన భోజనాన్ని, కూరలను పరిశీలించారు. విద్యార్థినులకు ఉదయం, మధ్యాహ్నం, సాయంత్రం వేళల్లో అల్పాహారం, భోజనం, అందించే మెనూ చార్ట్ ను పరిశీలించారు. విద్యార్థినులకు సంబంధించిన టాయిలెట్స్ ను పరిశీలించారు. పరీక్షలు రాస్తున్న ఇంటర్మీడియట్ విద్యార్థినులతో పాటు వార్షిక పరీక్షలు రాయబోతున్న విద్యార్థినులతో కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ వార్షిక పరీక్షలకు బాగా సన్నద్ధమై ఫలితాల్లో మంచి మార్కులు సాధించి రాష్ట్రంలో జిల్లా పేరును నిలపాలన్నారు. ఈ సందర్భంగా విద్యార్థినులకు కలెక్టర్ ఆల్ ది బెస్ట్ చెప్పారు. ప్రిన్సిపల్ శైలజ, ఉపాధ్యాయులు, అధ్యాపకులతో మాట్లాడి సమస్యలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. యథాస్థానానికి పాఠశాల, కళాశాలను తరలించేందుకు అక్కడ కావాల్సిన వసతి సదుపాయల గురించి ప్రతిపాదనలు సమర్పిస్తే వాటిని మంజూరు చేయనున్నట్లు కలెక్టర్ వెల్లడించారు. అనంతరం పదో తరగతి విద్యార్థినులకు కలెక్టర్ పరీక్ష ప్యాడ్లు, పెన్నులు, ఇతర పరీక్ష సామాగ్రి అందజేశారు. పదో తరగతి హాల్ టికెట్లను కలెక్టర్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల, కళాశాల ఉపాధ్యాయులు, అధ్యాపకులు, విద్యార్థినులు పాల్గొన్నారు.



# హన్మకొండ వార్త

## బాపూజీ ఆశయాలను కొనసాగించాలని పిలుపు.

### జిల్లా ప్రధాన కార్యదర్శిని సన్మానించిన పద్మశాలి నాయకులు.

*శాయంపేట, మార్చి 13,(ప్రభాతవార్త)*

మండల కేంద్రంలోని చేనేత సహకార సంఘ భవనంలో గురువారం అ ఖిల భారత పద్మశాలి సంఘ సమావేశం గ్రామ శాఖ అధ్యక్షులు బాసాని ప్రకాష్ అధ్యక్షతన నిర్వహించగా ముఖ్య అతిథులుగా అఖిలభారత పద్మశాలి సంఘ రాష్ట్రం ఉపాధ్యక్షులు వడ్నాల నరేందర్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు వైద్యం రాజగోపాల్, ఉపాధ్యక్షుడు వేణుగోపాల్, హనుమకొండ జిల్లా అధ్యక్షులు బచ్చు ఆనందం పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అఖిల



భారత పద్మశాలి సంఘాన్ని ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 1921లో స్థాపించాడని, అప్పటినుండి అనేక ఉప శాఖలుగా ఏర్పడి సహకార సంఘాలతో పాటు సేవా కార్యక్రమాలు నిర్వహించిన త్యాగదనుడు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ అని కొనియాడారు. రాష్ట్రంలో 50 సంవత్సరాలు నిండినచేనేత కార్మికులకు ఆసరా పెన్షన్, అర్హులైన ప్రతి ఒక్కరికి అంత్యోదయ రేషన్ కార్డులు ఇవ్వాలని అన్నారు. చేనేత సంఘాలలో పనిచేసే కార్మికులకు జియో ట్యాగింగ్ తో సంబంధం లేకుండా ప్రతి కార్మికునికి వైద్య సదుపాయాలు, అర్హులైన పేద వారందరికీ ఇందిరమ్మ ఇల్లు కేటాయించాలని, కార్మికులకు ప్రభుత్వం కల్పించే బీమా సౌకర్యాన్ని అందరికీ వర్తించేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంగా ఉన్నప్పుడు ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కొరకు ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ మంత్రి పదవిని అలవోకగా వదులుకున్నాడని, అంతటి త్యాగ గనుడిని నిత్యం స్మరించుకుంటూ బాపూజీ బాటలో మన పద్మశాలి నాయకులు, యువకులు కలిసిమెలిసి ఐక్యంగా నడవాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా అఖిలభారత పద్మశాలి మండల కన్వీనర్ గా సాంబయ్య, కన్వీనర్ గా వడ్డేపల్లి శ్రీనివాస్, బాసాని సాయి తేజను నియమించినట్లుగా రాష్ట్ర నాయకులు తెలియజేశారు. అనంతరం శాయంపేట మండల కేంద్రానికి చెందిన దిడ్డి రమేష్ హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమితులైన సందర్భంగా ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు, పద్మశాలి గ్రామ శాఖ ఉపాధ్యక్షులు ప్రభాకర్, చేనేత సంఘ చైర్మన్ మామిడి శంకర్ లింగం,డైరెక్టర్లు బూర లక్షీ ్మనారాయణ, దిడ్డి ప్రభాకర్, రంగు ఆనందం, పద్మశాలి నాయకులు బాసని రవి, మార్కండేయ, చిందం రవి, వలపదాస్ చంద్రమోళి, రాము, బత్తుల శ్రీధర్,కడారి చంద్రమోళి, వనం దేవరాజు, భాసాని వెంకటపతి, గోరంటల ప్రశాంత్, గొట్టుముక్కల రమేష్, పద్మశాలి కులస్తులు పాల్గొన్నారు.

## అరుణాచల క్షేత్రంలో చల్లా దంపతులు..

*పరకాల మార్చి 13 (ప్రభాత వార్త)*

తమిళనాడు రాష్ట్రంలోని అరుణాచల క్షేత్రంలో అగ్నిలింగ రూపంలో అవతరించిన పరమేశ్వరుడిని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి జ్యోతి దంపతులు దర్శించుకున్నారు.తోలుత గిరి ప్రదక్షణ చేసి అనంతరం స్వామీ వారిని దర్శించుకున్నారు.ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ..పంచభూతలింగ క్షేత్రాలలో ఒకటిగా అరుణాచలంలో అగ్నిలింగ రూపంలో వెలసిన ఆ పరమేశ్వరుడిని ధరించుకోవడం సంతోషంగా ఉందన్నారు.ఆ పరమశివుడి ఆశీస్సులతో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని ఆయన ఆకాంక్షి ంచారు.



## 34వ సారి రక్త దానం చేసిన పీఎం శ్రీ జడ్పీ హెచ్ స్ రాజుపేట్ మంగపేట ఉపాధ్యాయులు

*ములుగు, మార్చి 13, ప్రభాతవార్త :*




సంజీవని బ్లడ్ బ్యాంకు హనుమకొండ లో అజర హాస్పిటల్ లో మంజుల శ్రీనివాస్( టీచర్స్ కాలనీ హనుమకొండ)గారి కోసం గుండె ఆపరేషన్ కోసం నేను( కొత్త పల్లి పోషన్న ఉపాధ్యాయులు స్కూల్ 1అసిస్టెంట్ ఇంగ్లీష్ పీఎం శ్రీ జడ్పీ హెచ్ స్ రాజుపేట్ మంగపేట, ములుగు జిల్లా )34వ సారి రక్తదానం చేయడం జరిగింది. రక్తదానం చేసిన తర్వాత ఉపాధ్యాయులు మాట్లాడుతూ హనుమకొండ లో ఉన్న బ్లడ్ బ్యాంక్ అన్నింటిలో కూడా లడ్డు ప్యాకెట్ల నిలువ అనేది చాలా ఘోరంగా ఉంది తక్కువగా ఉంది కాబట్టి యువకులు ముఖ్యంగా 18 సంవత్సరాల నుండి 60 సంవత్సరాల వరకు తప్పకుండా రక్తదానం చేయండి చాలామంది రక్తం కోసం ఎదురుచూస్తున్నారు అని ఆందోళన వ్యక్తం చేశారు.

## 15న వెంకటాపూర్ లో ప్రపంచ వినియోగదారుల దినోత్సవం

*ములుగు, మార్చి 13, ప్రభాతవార్త :*




తేది.13.03.2025 రోజున వెంకటాపురం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మార్చి 15 ప్రపంచ వినియోగదారుల దినోత్సవం పురస్కరించుకొని ప్రపంచ వినియోగదారుల వారోత్సవాల సందర్భంగా వినియోగదారుల అవగాహన చైతన్య కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఉమ్మడి వరంగల్ జిల్లా వినియోగదారుల మండలి అధ్యక్షులు ప్రొఫెసర్ రతన్ సింగ్ ఠాగూర్ పాల్గొన్నారు. "ప్రపంచ వినియోగదారుల దినోత్సవం ప్రతి ఏటా మార్చి 15 వ తేదీన జరుపుకుంటామని, ఈ సంవత్సరం "స్థిరమైన జీవన శైలికి ఒక సరైన పరివర్తన" అను అంశాన్ని ఎంపిక చేసి అవగాహన చైతన్య కార్యక్రమాలు వారం రోజుల వరకు నిర్వహించడం జరుగుతోందని,ప్రకృతిని పర్యావరణాన్ని పరిరక్షిస్తూ, ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గిస్తూ, రాబోయే తరాలకు సరైన వాతావరణాన్ని కల్పించడం మన బాధ్యత అని,మనం అవసరం మేరకు మాత్రమే వస్తువులను, పరికరాలను, ఆహార పదార్థాలను సరైనవి చూసి కొనుగోలు చేసుకోవాలని, కల్తీలు, నకిలీ వస్తువుల పట్ల జాగ్రత్తగా ఉండాలని అన్నారు".ఈ కార్య క్రమంలో ములుగు,భూపాలపల్లి వినియోగదారుల మండలి అధ్యక్షులు చల్ల గురుగుల మల్లయ్య ,పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి.రాధిక ఉపాధ్యా యులు జనగాం బాబూరావు,కిషోర్ బాబు, కిరణ్,జ్యోత్న పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రాలకు ఒక పూట సెలవులు ఇవ్వాలి

*నర్సంపేట, మార్చి 13, ప్రభాతవార్త*

అంగన్వాడీ కేంద్రాలకు ఒక పూట సెలవుతో పాటు మే నెలలో సెలవులు ఇచ్చి టీహెచ్ఆర్‌కు అనుమతి ఇవ్వాలని కోరుతూ తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్(బిఆర్‌టియు) రాష్ట్ర అధ్యక్షురాలు నల్లా భారతి నేతృత్వంలో ప్రతినిధి బృందం మహిళాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ ప్రిన్సిపల్ సెక్రటరి అనితారాంచంద్రన్, కమిషనర్ కాంతి వెస్లిని కలిసి వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి వీ.రమాతార, కోశాధికారి వేధవతి, రాష్ట్ర నాయకులు ఎల్లమ్మ, రేణుక, రజితలు పాల్గొన్నారు.



## సిద్దార్థ గురుకులంలో హోలి వేడుకలు

*చెన్నారావుపేట, మార్చి 13, ప్రభాతవార్త*



చెన్నారావుపేటలోని సిద్దార్థ గురుకుల విద్యాలయంలో గురువారం ముందస్తుగా హోలి వేడుకలు నిర్వహించారు. హోలి పర్వదినం సందర్భంగా విద్యార్థినీలు ఉపాధ్యాయులు ఒకరిపై ఒకరు రంగులు చల్లుకొని శుభా కాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ అండెం కర్ణాకర్‌రెడ్డి మాట్లాడుతూ హోలిపండుగ ఉత్సవాలను సాంప్రదాయ బద్దంగా జరుపు కోవాలన్నారు. రసాయనాలు కలిపిన రంగులను వాడన్నారు. సహజంగా లభించే రంగులు ఎంతో మంచివన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యా యునీలు జున్నుతుల కవిత, కుండె రోజ, బొజ్జ స్వప్న పాల్గొన్నారు.

## కస్తూర్బా విద్యార్థినీలకు కంటి పరీక్షలు

*చెన్నారావుపేట, మార్చి 13, ప్రభాతవార్త*



మండలంలోని కస్తూర్బాగాంధీ బాలికల గురుకులంలో విద్యార్థినీలకు గురువారం కంటి పరీక్షలు నిర్వహించారు. ఆర్‌బిఎస్‌కే వారి ఆధ్వర్యంలో వైద్యులు డా.స్వర్ణలత, డా.భవితలను విద్యార్థిలను పరీక్షించారు. అలాగే దృష్టి లోపంతో ఇబ్బంది పడుతున్న వారికి కళ్లద్దాలు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాల్యం నుండే విద్యార్థినీలు కళ్లను జాగ్రత్తగా ఉంచుకోవాలన్నారు. తగిన పోషక పదార్థాలు తీసుకుంటూ సమయానికి నిద్రపోవాలన్నారు. కంటి చూపు ఉంటేనే ప్రపంచాన్ని చూస్తామన్నారు. ఎలాంటి ఇబ్బందులు ఉన్నా వెంటనే ప్రభుత్వ ఆసుపత్రులకు వెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో గురుకులం స్పెషల్ ఆఫీసర్ జ్యోతి, వైద్య సిబ్బంది స్మిత, జులేక ఉపాధ్యాయినీలు పాల్గొన్నారు.

## విద్యార్థులు గణితంపై పట్టు సాధించాలి

*నర్సంపేట, మార్చి 13, ప్రభాతవార్త*




విద్యార్థులు గణితంపై పట్టుసాధించడం ద్వారా ఉజ్వలమైన భవిష్యత్‌ను పొందవచ్చని కాకతీయ ప్రభుత్వ కళాశాల ప్రొ.టి.నరహరి అన్నారు. గురువారం పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గణితశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో ప్రిన్సిపాల్ ప్రొ.మల్లం నవీన్ అధ్యక్షతన అంతర్జాతీయ గణిత దినోత్సవం 'పిఐ-డే' జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రొ.టి.నరహరి ప్రస్తుత రోజుల్లో గణితం యొక్క ప్రాముఖ్యతను, అప్లికేషన్స్ ఆఫ్ డిఫరెన్షియల్ ఈక్వేషన్స్ అనే అంశంపై ఉపన్యాసించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డా.బైరి సత్యనారాయణ, అకాడమీ కోఆర్డినేటర్ డా.కందాల సత్యనారాయణ, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామ్స్ కమలా కర్, స్టాఫ్ సెక్రటరీ డా.సోమయ్య, డా.రాంబాబు, డా.రాజీరు, డా.భద్రు, డా.బి.గాయత్రి, డా.సంధ్య, రజిత, డా.పూర్ణచందర్, వీరన్న, రమేష్, గ్లోరి, మాధవి, భార్గవి, లక్ష్మి, ఆనందరావు తదితరులు పాల్గొన్నారు.

## రైతులు విత్తన శుద్ధి చేసి విత్తితే మేలైన పంటలు

**దుగ్గొండి, మార్చి 13, ప్రభాతవార్త** రైతులు విత్తనశుద్ధి చేసి విత్తితే మేలైన పంటలు వస్తాయని జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ అన్నారు. మండల కేంద్రంలో వరి, మొక్కజొన్న పంటల్లో గురువారం జాతీయ ఆహార భద్రత మిషన్ వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో క్షేత్రీయ ప్రదర్శన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు నూతన వంగడాలతో వ్యవసాయం సాగు చేస్తే మేలైన పంటలు వస్తాయన్నారు. మంచి విత్తనాలు ఎంపిక చేసుకొని విత్తుకోవాలన్నారు. అనంతరం గిర్నిబావి మనగ్రోమోర్ సెంటర్, లక్ష్మిపురం సొసైటి, దుగ్గొండి సొసైటి ఫర్టిలైజర్ షాపులను పరిశీలించారు. రైతులకు అధిక ధరలకు విక్రయించవద్దన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈవోలు హనుమంతు, విజయ్‌కుమార్, రైతులు పాల్గొన్నారు.

# ములుగు వార్త

## జిల్లా ప్రజలకు హోళీ శుభాకాంక్షలు. జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.

*ములుగు, మార్చి 13, ప్రభాతవార్త :*



హోళీ పండుగను పురస్కరించుకుని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. జిల్లా ప్రజలకు హోళీ వేడుక శుభాకాంక్షలు తెలియ జేశారు. రాగద్వేషాలకు అతీతంగా అందరినీ ఒక్కచోట చేర్చే ఈ హోళీ వేడుక ప్రజలందరి జీవితాలలో సంతోషపు వెలుగులు నింపాలని ఆకాంక్షించారు. జిల్లా ప్రజలు ఆనందోత్సా హాలతో హోళీ వేడుక జరుపుకోవాలని అభిలషించారు. సహజ రంగులను వినియోగిస్తూ సంప్రదాయబద్ధంగా హోళీ నిర్వహించుకోవాలని హితవు పలికారు.

## తెలంగాణ ఎకనామిక్ స్టాటిస్టికల్ సభార్డినేట్స్ అసోసియేషన్ (టెస్సా) ములుగు జిల్లా ఫోరం ఎన్నిక

*ములుగు, మార్చి 13, ప్రభాతవార్త :*




టిఎన్జీవోస్ యూనియన్ ములుగు జిల్లా అధ్యక్షులు శ్రీ పోలు రాజు గారి ఆధ్వర్యంలో తెలంగాణ ఎకనామిక్ మరియు స్టాటిస్టికల్ సభార్డినేట్స్ అసోసియేషన్ (టెస్సా) ములుగు జిల్లా ఫోరం ఎన్నికలు టీఎన్జీవో భవన్ ములుగు జిల్లాలో నిర్వహించడం జరిగింది. ఫోరం అధ్యక్షులుగా శ్రీ ఉల్లోజు లక్ష్మీనారాయణ, కార్యదర్శిగా జి. శ్రీనివాస్, కోశాధికారిగా పి.నాగరాజు, ఉపాధ్యక్షులుగా ఎన్. వంశీ మరియు ప్రచార కార్యదర్శిగా జి.తిరుపతి గార్లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు పోలు రాజు మాట్లాడుతూ ఎన్నుకోబడిన సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేసి సంఘం పటిష్టతకు తోడ్పడాలని, ఉద్యోగుల సమస్యలను పరిష్కరించడంలో ముందు వరుసలో ఉండాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మేడి చైతన్య, సహాధ్యక్షులు భూక్య లాల్ నాయక్ మరియు గోవిందరావుపేట యూనిట్ అధ్యక్షులు పాయం కిషోర్ కుమార్ మరియు రాష్ట్ర టేస్సా ఫోరం కార్యవర్గ సభ్యులు డి.సాంబయ్య పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణ అనంతరమే ఉద్యోగ నియామకాలు చేపట్టాలి

**నెక్కొండ, మార్చి 13, ప్రభాతవార్త** నిండు శాసన సభలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇచ్చిన హామీని నిలబెట్టుకొని నోటిఫికేషన్లను ఉద్యోగ నియాకమాలను నిలిపివేయాలని ఎంఆర్‌పిఎస్ మండల అధ్యక్షులు ఇదునూరి వెంకన్న డిమాండ్ చేశారు.



గురువారం నెక్కొండ తహసీల్దార్ కార్యాలయం ముందు ఎంఆర్‌పిఎస్ చేపట్టిన రిలే నిరాహార దీక్షలో ఆయన పాల్గొని మాట్లాడారు. అలాగే ఎస్సీ వర్గీకరణకు చట్టబద్దత చేపట్టాలని, మంత్రివర్గ విస్తరణలో మాదిగలకు రెండు మంత్రి పదవులు ఇవ్వాలని కోరారు. ప్రస్తుతం జరుగుతున్న శాసన సభ సమావేశాల్లోనే ఈ నిర్ణయం తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు బిర్రు కమలహాసన్, మండల సలహాదారులు కందిక వీరస్వామి, విద్యార్థి సంఘం నాయకులు ఈదునూరి సురేష్, స్వామి, రామచందర్, డెక్క అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## పైకమే లేదాయె... పునాది ఎలా నిర్మించాలి?

**ముందుగా డబ్బులు ఇవ్వండి**

**ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు**

**ఇందిరమ్మ ఇల్లుకి మార్గదర్శకాలేవీ?**

**స్లోపాయిజన్ వాయిదాలు?**

*(పరకాల ప్రభాత వార్త)*

గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లను మంజూరి చేసింది. పునాది వరకు ఇల్లు నిర్మించుకుంటే మొదటి విడత డబ్బులు మంజూరు చేసేవారు. అలా ఇల్లు నిర్మించుకున్న లబ్ధిదారులకు చివరిలోనే మొదటి దఫా డబ్బులు కూడా విడుదల చేయలేదు. అదే తెలంగాణా ఉద్యమం ఊపందుకుంది. ఆ సమయంలో నిర్మాణం పూర్తి అయిన వారికి డబ్బులు అందిస్తామని హౌజింగ్ బోర్డు అధికారులు ఆయా లబ్ధిదారులతో ఇంటి ఫోటోలు తీసుకున్నారు. ఆ తర్వాత రేపు మాపు అంటూ నమ్మబలుకుతూ హౌజింగ్ బోర్డు కార్యాలయం చుట్టూతిప్పించుకున్నారు. తెలంగాణా ఉద్యమంలో ప్రత్యేక తెలంగాణా ఆవిష్కృతమైంది. ప్రభుత్వం మారింది. తెలంగాణ రాష్ట్ర సమితి విజయం సాధించి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. హౌజింగ్ బోర్డును రద్దు చేసింది. ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకున్న లబ్ధిదారులకు డబ్బులు అందిస్తామని దినసరి వేతనం ఆ లబ్ధిదారుల వివరాలు సేకరించింది. తన పదేండ్ల పాలనలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు నయా పైసా కూడా అందించలేదు. ఇప్పుడు అలాంటి పరిస్థితి రాకుండా పునాది నుంచి మొదలు పై కప్పు దాకా దశలవారిగానే డబ్బులు చెల్లించిన పర్వాలేదు. కాగా తొలుత పునాదికి రూ.లక్షలు విడుదల చేసి పనులు ప్రారంభించేందుకు పూనుకోవాలని లబ్ధిదారులు కోరుతున్నారు. లేదా నివాసస్థలం ఉన్నవారికి ఇష్టమున్న రీతిలో ఇల్లు కట్టుకునేలా మార్గదర్శకాలను ప్రభుత్వం రూపొందించాలని లబ్ధిదారులు కోరుతున్నారు. ఇప్పటికే ఏడాది పైగా కాలం నుంచి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు స్లో పాయిజన్ లా వాయిదా పడుతూనే ఉన్నాయని లబ్ధిదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## మండల ప్రత్యేక అధికారి సేవలు చిర స్మరణీయం

**మండల పరిషత్ అభివృద్ధి అధికారి పెద్ది ఆంజనేయులు**

*పరకాల మార్చి 13 (ప్రభాత వార్త)*

పరకాల మండల ప్రత్యేక అధికారి డాక్టర్ కె వెంకటనారాయణ సేవలు చిరస్మరణీయమని పరకాల మండల అభివృద్ధి అధికారి పెద్ది ఆంజనేయులు అన్నారు. మండల ప్రత్యేక అధికారి వెంకట నారాయణ హన్మకొండ ఉప సంచాలకులు సంయుక్త సంచాలకులు గా పదోన్నతి పై ఖమ్మం జిల్లా కు బదిలీపై వెళ్లిన సందర్భంగా గురువారం ఎంపిడిఓ ఆంజనేయులు అధ్యక్షతన ఏర్పాటు చేసిన ఆత్మీయ వీడ్కోలు కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్లు, మండల స్థాయి అధికారులు మాట్లాడుతూ డాక్టర్ వెంకటనారాయణ బదిలీ బాధాకరం కానీ ఏప్రిల్ మాసంలో పదవీ విరమణ ఉన్న సమయంలో పదోన్నతి పై వెళ్లడం సంతోష దాయకం అని అన్నారు. పరకాల మండలంలో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా చాకచక్యంగా పరిపాలన సాగించారని కొనియాడారు.ఈ సందర్భంగా డాక్టర్ కె వెంకటనారాయణ మాట్లాడుతూ పరకాల మండలంలో పంచాయతీ రాజ్ శాఖ లో సుదీర్ఘ అనుభవం కలిగిన యంపిడీఓ మంచి అధికారులు పంచాయతీ కార్యదర్శులు ఉన్నారని తనకు ప్రత్యేక అధికారి గా ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చేశారని ప్రశంసించారు. అనంతరం ఆయనను యంపిడీఓ, కార్యాలయ, ఈజియస్ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు శాలువా, మెమెంటో, గజమాలతో ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో కార్యాలయ పర్యవేక్షకులు సిహెచ్ శైలశ్రీ, ఏపీఓ ఇందిర , హాస్టల్ వార్డెన్ లు అమృతరావ్ ,అందె రవి పంచాయతీ కార్యదర్శులు వెంకట లక్ష్మణ్, సుమలత రిజ్వానా ఫీల్డ్ అసిస్టెంట్లు కోమల పాల్గొన్నారు.



## ఎస్సీ వర్గీకరణ బిల్లులో ఉన్న లోపాలను సరి చేయాలి

**ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి ఏకు శంకర్ మాది**

*పరకాల మార్చి 13 (ప్రభాత వార్త)*

ఎస్సీ వర్గీకరణ బిల్లులో ఉన్న లోపాలను సరి చేయాలనిఎం ఆర్ పి ఎస్ రాష్ట్ర కార్యదర్శి ఏకు శంకర్ మాదిగ డిమాండ్ చేశారు. ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఎస్సీ వర్గీకరణ బిల్లులో లోపాలు ఉన్నాయని దానిని సరి చేయాలని డిమాండ్ చేస్తూ పరకాల పాత మున్సిపల్ కార్యాలయం ఎదుట చేపట్టిన 4వ రోజు నిరాహార దీక్షను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఏకు శంకర్ మాదిగ మాట్లాడుతూ మంద కృష్ణ మాదిగ ఆధ్వర్యంలో ఎస్సీ వర్గీకరణ బిల్లుకై ఎన్నో ఏళ్లుగా ఉద్యమిస్తున్నామని కేంద్రంలో బిల్లు ప్రవేశ పెట్టిన తర్వాత అసెంబ్లీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీ బిల్లు ప్రస్తావన చేశారని దానిలో లోపాలు ఉన్నాయని సరిచేసి మరలా ప్రవేశపెట్టి చట్టబద్ధత కల్పించాలన్నారు. ఎస్సీ వర్గీకరణ బిల్లులో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏ బి సి గా గుర్తించారని మాదిగలందరూ ఏ బిసిడిలుగా కావాలని కోరుతున్నారని, రాష్ట్ర ప్రభుత్వం షమీం అక్తర్ ఎస్సీ రిజర్వేషన్ కమిషన్ ఇచ్చిన నివేదికలో ఎబిసి లుగా గుర్తించారని దీనితో తీవ్ర అన్యాయం జరుగుతుందని, ఎబిసిడిలుగా వర్గీకరించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా మంత్రివర్గంలో ఇద్దరు మాదిగలకు చోటు కల్పించి మాదిగలను గౌరవించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు పెండల మహేందర్, పెండల రవీందర్, ఏకు రమేష్, పెండెల ఉదయ్, పెండల రవికుమార్, కేతపాక శంకర్,కొమ్ముల చిరంజీవి, ఎమ్మార్పీఎస్ మండల ఉపాధ్యక్షుకొయ్యడ కుమార్ పాల్గొన్నారు.



## సంస్కృతి, సంప్రదాయాలను ప్రపంచానికి చాటిన వనిత.

**ఘనంగా ఎమ్మెల్సీ కవిత జన్మదిన వేడుకలు.**

**జాగృతి రాష్ట్ర కార్యదర్శి అమ్మ అశోక్.**

*శాయంపేట, మార్చి 14, (ప్రభాతవార్త)*

తెలంగాణ రాష్ట్ర సంస్కృతి, సంప్రదాయాలు ప్రపంచానికి చాటిన వనిత జాగృతి రాష్ట్ర అధ్యక్షురాలు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితని జాగృతి రాష్ట్ర కార్యదర్శి అమ్మ అశోక్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో కవిత జన్మదిన వేడుకలు అశోక్ ఆధ్వర్యంలో ఘనంగ నిర్వహించారు. ఈ క్రమంలో మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. అనంతరం పరకాల అమ్మ ఫౌండేషన్ ద్వారా 20 మంది రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో పిహెచ్సి డాక్టర్ శివకృష్ణ, జాగృతి మండల అధ్యక్షుడు మహమ్మద్ పాషా, బి ఆర్ ఎస్ సి రాష్ట్ర నాయకులు కొమ్ముల శివ, మారపల్లి మోహన్, మైలారం మాజీ సర్పంచ్ అరికిల్ల ప్రసాద్, మాజీ ఎంపీటీసీ విజయవిజయ్, తిరుపతి రెడ్డి,విజేందర్, సుమన్,బెరుగు గోపి పాల్గొన్నారు.



## శ్రీ వేద స్కూల్లో హోలీ సంబరాలు.

*శాయంపేట, మార్చి 14, ప్రభాతవార్త:*

మండలంలోని పెద్దకోడపాక శ్రీ వేద పాఠశాలలో గురువారం ముందస్తుగా హోలీ సంబరాలు స్కూల్ ప్రధానోపాధ్యాయుడు విజయ్ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. విద్యార్థులు జాజిరి ఆటలు ఆడి హోలీ సంబరాల్లో రంగురంగుల కలర్లు చల్లుకొని నృత్యాలు చేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు విజయ్ మాట్లాడుతూ విద్యార్థులకు మన సంస్కృతి సాంప్రదాయాల గురించి వివరించడం జరిగింది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు వేద, ప్రియాంక, కీర్తి రెడ్డి, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## మాజీ ఎమ్మెల్యే పై అసత్యపు ఆరోపణలు చేస్తే సహించేది లేదు.!!

**పిఎసిఎస్ వైస్ చైర్మన్ దూదిపాల తిరుపతిరెడ్డి.**

*శాయంపేట, మార్చి 14, (ప్రభాతవార్త)*

భూపాలపల్లి నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణరెడ్డి పై అసత్యపు ఆరోపణలు చేస్తే సహించేది లేదని పిఎసిఎస్ వైస్ చైర్మన్ దూదిపాల తిరుపతిరెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ



సందర్భంగా తిరుపతి రెడ్డి మాట్లాడుతూ చలివాగు ప్రాజెక్టు అడ్డం పెట్టుకుని చేపల వ్యాపారం చేశాడని కాంగ్రెస్ నాయకులు మాట్లాడిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో అప్పటి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి సహకారంతో చలి వాగు ప్రాజెక్టు నిండు కుండలా ఉండేదని గుర్తు చేశారు.భూగర్భ జలాలు అడుగంటడానికి కారణం కాంగ్రెస్ ప్రభుత్వం అసమర్ధత పాలనా కాదని ధ్వజమెత్తారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉండి రైతులకు నీళ్ల ఇవ్వకుండా ధర్నాలు చేయడం సిగ్గుచేటని విమర్శించారు. ఇటీవల హైదరాబాదులో జరిగిన రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ మంత్రి సమక్షంలో దేవాదుల రివ్యూ సమావేశంలో కనీసం చలివాగు ప్రాజెక్టుపై నోరు ఎందుకు మెదపలేదని వెల్లడించారు. రైతుల పంటలు ఎండిపోతుంటే, సాగునీటిపై ఎమ్మెల్యే మోనం వహించడం పై ఆంతర్యం ఏమిటో అని ప్రశ్నించారు. మచ్చలేని నాయకుడు మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి పైన విమర్శలు చేస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకుడు రాంశెట్టి లక్ష్మారెడ్డి, మాజీ పరకాల ఏఎంసీ వైస్ చైర్మన్ మారపల్లి నందం, బిఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు మారపల్లి మోహన్, శాయంపేట గ్రామ బిఆర్ఎస్ అధ్యక్షుడు గాదె రాజేందర్, బిఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు కొమ్ముల శివ, మాజీ సర్పంచులు అరికిళ్ల ప్రసాద్, వలపదాస్ చంద్రమోళి, మాజీ ఎంపీటీసీ విజయ విజయ్,చల్ల శ్రీనివాసరెడ్డి,రంగు మహేందర్, కరుణ్ బాబు, దేవయ్య, కూతాటి రమేష్ పాల్గొన్నారు.

## ప్రశాంతంగా హోలీ పండుగను జరుపుకోవాలి.

**ఎస్సై జక్కుల పరమేష్**

*శాయంపేట, మార్చి 14, (ప్రభాతవార్త)*

ప్రశాంతమైన వాతావరణంలో మండల ప్రజలు హోలీ పండుగ జరుపుకోవాలని ఎస్సై జక్కుల పరమేష్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.ఈ మేరకు ఎస్సై మాట్లాడుతూ సాంప్రదాయమైన రంగులతో హోలీ పండుగను ఆడుకోవాలని ప్రజలకు సూచించారు. హోలీ అనంతరం యువత,చిన్న పిల్లలు చెరువులు ,బావుల దగ్గరికి వెళ్లి ప్రమాదాల బారిన పడద్దని వెల్లడించారు.యువత మద్యం సేవించి ద్విచక్ర వాహనాలపై వేగంగా వెళుతూ ప్రజలకు ఇబ్బందులకు కలిగిస్తే కఠిన చర్యలు ఉంటాయని అన్నారు.హోలీ ఆడే సమయంలో గొడవలు,అల్లర్లకు పాల్పడిన, మహిళలపట్ల అసభ్యంగా ప్రవర్తించిన చట్ట ప్రకారం చర్యలు ఉంటాయని హెచ్చరించారు.



# చదువులను మాని గజాయి తాగి అసాంఘిక కార్యకలాపాల వైపు యువత

**గంజాయి మద్యం గ్రామాల్లో జోరుగా అమ్మకాలు సోద్యం చూస్తున్న సంబంధిత అధికారులు**

**కిరణం,బెల్ట్ షాపుల్లో సిగరెట్ ప్యాక్ లో గంజాయి అమ్మకాలు**

ప్రభాత వార్త ఎల్కతుర్తి

మండలములోని వివిధ గ్రామాల్లో దాదాపు 20 గ్రామపంచాయితీ లు ఉండగా ఒక్కొక్క గ్రామపంచాయితీ లో 15 నుండి 20 బెల్ట్ షాపులు నడవడం గమనర్హాం వీరికి పూర్తి మద్దతు సంబంధిత అధికారులు సిబ్బంది అనడానికి సందేహం లేదంటున్న ప్రజన్నిక మద్యం షాపు యజమానుల వత్తాసు పలుకుతూ చోద్యం చూస్తున్న అధికార యంత్రాంగం పూర్తి మద్దతు కూడా ఉంటుంది వారు ఏ ఒక్కరిని అరెస్ట్ చేయ్యరు ఆశాక అండగా ఉంటుంది. ఒక్కొక్క షాపు అమ్ముకోవాలనుకుంటే నియమ నిబంధనలు పాటించి 10000 నుండి 20 వేల వరకు డిపాజిట్ చేసి పూర్తిగా స్వేచ్ఛగా అ శాఖ అండతో అమ్ముకోవచ్చు...

మాకేం భయం అన్నట్లు యువత మద్యం. కల్లు గంజాయి తాగడములో ముందుంటారు. తల్లి తండ్రుల పట్ల గురువుల పట్ల పెద్దల పట్ల పూర్తి గా విజ్ఞేత కోల్పోయి మాట్లాడుతారు.చిన్న చిన్న సమస్య ఇంట్లో జరగుతున్న విషయాలపై ఆక్రోశం.ఆవేశం కట్టలు కట్టుకొని పెంచుకొని ఆవేశానికి గురై తాగిన మత్తులో అడ్డు వచ్చిన వారికి ఖతం చేస్తూ జైళ్ల పాలు అవ్వడం మనం చూస్తూనే ఉన్నాం మండలములో కేశాపూర్ గోపల్పూర్ వల్బపూర్ గ్రామలో కాకుండ్ల ధామెర. ముల్కనూరు పంచాయితీ పెద్దల సమీక్షములో స్వంత వదినే చి నైనా ను.అన్నా కుమారులు దారుణంగా చంపడం నాలుగు రోజుల క్రితం వీరణరాయనాపూర్ మద్యం మత్తులో తల్లిని చంపిన కొడుకు మనం పత్రికలో చూస్తూనే ఉన్నాం వీటితో పాటు యువత బైక్ రేసింగ్ అమ్మాయిలను చూసింగ్ చెయ్యడం వంటి ఘటనలు చూస్తూనే ఉన్నాం ఆరు గంటలు దాటింది అంట్టే గంజాయి బాట పట్టి వారి వారి అడ్డాలకు ఫోన్ల ద్వారా చేరుకొని విశాలమైన ప్రదేశాలకు వెళ్లి సేద తీర్చుకొని వారియొక్క కార్యకలాపాలను ముగించుకొని గ్రామాల్లోకి వస్తూ మోటర్ బైక్ శబ్దాలు ఆటో ల శబ్దాలు కర్ణ బేరీలు దెబ్బతినే విధంగా గంజాయి మత్తులో రేసు లిస్తూ రోడ్ల పై దూసుక వెళ్తూ కనబడుతూ అన్నారు..

విరి యొక్క ఆడ్డాలు....

పొలాల గట్లు చెరువు కట్టలు. కూలిపోయిన ఇండ్లు. స్మశాన వాటికలు డోరులు లేని పాఠశాల గదులు వీరికి అడ్డాలుగా చెప్పవచ్చు.గజాయి సేవించే వారి వయసు దాదాపు గా 21ఏండ్ల లోపు వారే అని చెప్పవచ్చు ఎక్కువ మద్యం గంజాయి తాగడములో యువతనే ముందు ఉంటారు. వారి యొక్క ప్రవర్తన పక్కదారి వెళుతూ గంజాయి మద్యం కు బానిసై పాఠశాలకు వెళ్లకుండా చదువులను మాని అసాంఘిక కార్య కలపాలకు అలవాటు పడి కుట్నుబాలు విచ్ఛిన్నం అవ్వడం కారణము విరే అవ్వుతున్నారు. విరిపై ఎన్ని సార్లు చెప్పినా చట్టాలు తీసుక వచ్చిన ప్రజల్లో యువకుల్లో ఎన్నో రకాలుగా కౌన్సెలింగ్ ఇచ్చినప్పటికీ వారి ప్రవర్తన లో మార్పు లేదు ఒక్క క్క గ్రామములో దాదాపు 15 నుండి 30 మంది యువత మద్యానికి బానిస అవ్వడం భాదకరం విశేషం.....





# వరంగల్ వార్త

## ఉద్యమకారుడు సాతూరి వెంకన్న ను పరామర్శించిన అంబేద్కర్ సంఘం రాష్ట్ర నాయకులు

ప్రభాత వార్త ఎల్కతుర్తి

మండలం దామెర గ్రామానికి చెందిన దళిత,బహుజన,తొలి తరం ఎమ్మార్పీఎస్ ఉద్యమకారుడు సాతూరి వెంకన్న గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స పొందుతున్నారు.బుధవారం తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వెలకంటి దయాకర్,మేకల చేరాలు తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జన్ను నర్సయ్య,



తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెప్యాల ప్రకాష్,రాష్ట్ర అధికార ప్రతినిధి తూముల సదానందం, నియోజకవర్గ ఉపాధ్యక్షులు గొర్రె థామస్ సాతురి వెంకన్నను వారి స్వగృహంలో కలిసి 50 కేజీల బియ్యాన్ని అందజేసి పరామర్శించి నట్లు వారన్నారు .ఈ సందర్బంగా తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వెలమకంటి దయాకర్ మాట్లాడుతూ సాతురి వెంకన్న ఎమ్మార్పీఎస్ తొలితరం ఉద్యమకారుడిగా దళిత హక్కులు,సాధికారత కోసం, సామాజిక,ఆర్థికంగా వెనుకబడిన మాదిగల కోసం మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో ఏబిసిడి వర్గీకరణ లక్ష ్యంగా ఏర్పడిన ఎమ్మార్పీఎస్ ఉద్యమంలో మాదిగల సామాజిక న్యాయం కోసం అనేక ఉద్యమాల్లో పాల్గొన్నారు.ఎమ్మార్పీఎస్ ఉద్యమంలో పాల్గొంటూనే, మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు అనేక ఉద్యమాల్లో పాల్గొని అందరికీ స్ఫూర్తిగా నిలిచారన్నారు.ఆయన చేసిన ఉద్యమాలు భావితరాలకు స్ఫూర్తి అని ఈ సంధర్బంగా మీడియాతో అన్నారు

## ఘనంగా కవితక్క జన్మదిన వేడుకలు

ప్రభాతవార్త, వెంకటాపూర్(రామప్ప):

తెలంగాణ జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితక్క జన్మదిన సందర్భంగా ములుగు జిల్లా జాగృతి అధ్యక్షుడు డా.రవీందర్ ఆదేశానుసారం జిల్లా జాగృతి నాయకులు అంతటి రాము ఆధ్వర్యంలో



కవితక్క జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యునెస్కో గుర్తింపు పొందిన రామప్ప రామలింగేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం లక్ష్మీ ృదేవిపేట గ్రామంలోని 10వ తరగతి విద్యార్థినీ విద్యార్థులకు ఎగ్జామ్ కిట్ ని అందించారు. అనంతరం కేక్ కట్ చేసి సంబురాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో జాగృతి నాయకులు గునిగంటి హరీష్, ముడిగె రాజ్ కుమార్, పోలం శ్రావణ్, మూడ్ తిరుపతి, బొల్లవేని రమేష్, జంగిలి శ్రీకాంత్, సాగర్, రాజు, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబాన్ని పరామర్శ

ప్రభాతవార్త, వెంకటాపూర్(రామప్ప):

మండలంలోని ఎల్లారెడ్డిపల్లి గ్రామానికి చెందిన భారాస పార్టీ సీనియర్ నాయకులు కీర్తిశేషులు



మర్రి కోటయ్య యాదవ్ తండ్రి మర్రి పెద్ద మల్లయ్య బుధవారం రాత్రి మృతి చెందగా.. వి ష యం తెలుసుకున్న భారాస పార్టీ మండల అధ్యక్షులు లింగాల రమణారెడ్డి మరియు జిల్లా సీనియర్ నాయకులు మల్క రమేష్ గురువారం స్థానిక నాయకులతో కలిసి మృతుని స్వగ్రామానికి వెళ్లి మృతుడి పార్థివ దేహానికి పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించి వారి పవిత్రమైన ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటూ ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ చింతిరెడ్డి ప్రసాద్ రెడ్డి, గ్రామ కమిటీ అధ్యక్షులు సోమిడి రవి, పెద్దలు చింతిరెడ్డి అనూజ్ రెడ్డి, మర్రి కేశవులు, గువ్వా వీరస్వామి, వీరగాని సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అంబేద్కర్ అభయస్థం పూర్తి సమాచారం ఇవ్వాలి......

## దళిత హక్కులపోరాట సమితి

ప్రభాత వార్త ఏల్కతుర్తి

మండల కేంద్రములో దళిత హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్ష కార్యదర్శిలు నిమ్మల మనోహర్ ,రొంటాల దేవా మాట్లాడుతూ..కాంగ్రెస్ ప్రభుత్వం తన ఎన్నికల మేనిఫెస్టోలో దళిత బంధు స్థానంలో అంబేద్కర్ అభయస్థం పేరు మీద ప్రతి దళిత కుటుంబానికి 12 లక్షల రూపాయలు అధికారంలోకి రాగానే ఇస్తామని చెప్పి అధికారంలోకి వచ్చి గత 14 నెలలుగా అంబేద్కర్ అభయస్థం గురించి మాట్లాడకపోవడం విడ్డూరమని ఈ సంధర్బంగా అన్నారు ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఎంపీ కావ్య ్రతక్షణమే స్పందించి ముఖ్య మంత్రి దృష్టికి తీసుకొని వెళ్ళి అంబేద్కర్ అభయస్తం మాట్లాడేల కృషి చేయాలని లేకుంటే ఈనెల 16న ఘనపూర్ లో సమావేశాన్ని అంబేద్కర్ వారసులం అడ్డుకుంటామని ఈ సంధర్బంగా నిమ్మల మనోహర్ అన్నారు....



## హోలి ప్రశాంతంగా జరుపుకోవాలి

**మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు**

**రామప్ప చెరువు సందర్శన నిలిపివేవెంకటాపూర్ ఎస్సై జక్కుల సతీష్**

ప్రభాతవార్త, వెంకటాపూర్(రామప్ప):

హోలీ వేడుకలను మండల ప్రజలు ప్రశాంతంగా జరుపుకోవాలని వెంకటాపూర్ ఎస్సై జక్కుల సతీష్ అన్నారు. ఈ మేరకు ఆయన గురువారం మండలంలోని పాలంపేట గ్రామ శివారులో గల రామప్ప చెరువు పరిసరాలను సందర్శించి ఈ సందర్భంగా ఎస్సై జక్కుల సతీష్ మాట్లాడారు.. హులీ పండుగను పురస్కరించుకొని బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించటం నేరమని, మద్యం సేవించి వాహనాలు నడపవద్దని, ఎవరైనా మద్యం సేవించి వాహనం నడిపితే కఠినచర్యలు తప్పదని ఆయన హెచ్చరించారు. ప్రమాదాల నివారణలో భాగంగా రామప్ప చెరువు సందర్శన రెండు రోజులపాటు నిలిపివేస్తున్నట్టు తెలిపారు. గ్రామాల్లోని ప్రజలు ఎలాంటి అల్లర్లు జరుగకుండా ప్రశాంత వాతావరణంలో వేడుకలను జరుపుకోవాలని ఆయన సూచించారు. వేడుకలను పురస్కరించుకొని మండలంలో గట్టి బందోబస్తు చర్యలు ఏర్పాటు చేయనున్నట్టు ఎస్సై పేర్కొన్నారు. అతివేగంగా వాహనాలు నడిపి ప్రమాదాలకు గురికావద్దని, అదేవిధంగా గ్రామాల్లోని చెరువులు, కుంటల్లో ఈతలు కొట్టేందుకు ప్రజలు వెళ్లోద్దని, ముఖ్యంగా మండలంలో శాంతి భద్రతలకు విఘాతం కలుగకుండా ప్రజలు నడుచుకోవాలని కోరారు.



# ఎండిన పంటకు నష్టపరిహారంకోసం కలెక్టరేట్‌ముందు ధర్నా

*జనగామ టౌన్, మార్చి13 ప్రభాతవార్త :*

ఎండిన వరిపంటలకు నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్‌చేస్తూ జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముందు సీపీఎం ఆధ్వర్యంలో గురువారం ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎండి.అబ్బాస్, జిల్లాకార్యదర్శి మోకు కనకారెడ్డి మాట్లాడుతూ జనగామ



జిల్లాలో ఎండిపోయిన వరి పంటకు ఎకరాకు 50వేల రూపాయల నష్టపరిహారం ఇవ్వాలని, జనగామ జిల్లాలో పంటల ఎనమరేషన్ చేపట్టాలని, ప్రభుత్వం ముందస్తు ప్రణాళిక ప్రకారం చర్యలు తీసుకోకపోవడం వల్లనే జిల్లాలో రైతుల పంటలు ఎండిపోతున్న ఈ దుస్థితి పాలక కాంగ్రెస్ ప్రతిపక్ష బీఆర్ఎస్ ఒకరిని ఒకరు నిందించుకోవడం కాకుండా అసెంబ్లీలో రైతాంగ సమస్యలపై చర్చించాలని, జిల్లాకు చెందిన ముగ్గురు ఎమ్మెల్యేలు రైతుల పంట పొలాలు అనకుండా తాగు, సాగునీరు అందించే విధంగా తక్షణం చర్యలకు పూనుకోవాలని లేకుంటే రైతాంగాన్ని సమీకరించి ఎమ్మెల్యేల ఇండ్లు ముట్టడిస్తామని హెచ్చరించారు. జనగామ జిల్లాకు ఈనెల 16న వస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతుల ఎండుతున్న పంటలను ఎనమరేషన్ చేసి నష్టపరిహారం అందించుటకు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆదేశిస్తు స్పష్టమైన ప్రకటన చేయాలని డిమాండ్‌చేశారు. తక్షణం జిల్లాలోని రిజర్వాయర్లను దేవాదుల నీటితో నింపి చెరువుకుంటలను నింపాలి పెండింగ్ లో ఉన్న కాలువల పనులను పూర్తి చేయాలని డిమాండ్‌చేశారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ..

*జనగామ టౌన్, మార్చి13 ప్రభాతవార్త :*

జనగామ జిల్లాకేంద్రంలో గల వీవర్స్‌కాలనీ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జి.కృష్ణవేణి విద్యార్థిని విద్యార్థులలో నాయకత్వ లక్షణాలు, స్వీయ క్రమశిక్షణ పెంపొందించడానికి స్వయం పరిపాలన



దినోత్సవాన్ని గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా అమృతం రుథ్విక్, జిల్లా విద్యాశాఖ అధికారిగా కందుల అజయ్‌కుమార్, మండల విద్యాశాఖ అధికారిగా బిట్ల సుశాంత్, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులుగా లాస్య, దీపిక, రక్షిత, శ్రీలక్ష్మి, భవాని, వినయ్ శ్రీ, శాలిని, కీర్తన, హర్షిని, సాత్విక్, రిత్విక్, కేశవ్, అజయ్‌కుమార్, సుశాంత్, శివకృష్ణ, శివ దత్త, ఉజ్వల్, జశ్వంత్, వరుణ్, సందీప్ ఉత్సాహంగా విద్యార్థిని, విద్యార్థులకు పాఠ్యాంశాలను బోధించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్పర్సన్ నిర్మల మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు చక్కని క్రమశిక్షణతో చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని కోరారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు రోజా, వాణిశ్రీ, స్రవంతి పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ కవితకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన రేఖరాజు

*జనగామ రూరల్, మార్చి13 ప్రభాతవార్త :*

జనగామ మండలం పెంబర్తి గ్రామంలోని బీఆర్ఎస్ నాయకులు చిన్నబోయిన రేఖ రాజు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు జన్మదిన



శుభాకాంక్షలు తెలియచేశారు. గురువారం హైదరబాద్‌లోని కవిత నివాసంలో ఆమెను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించి జన్మదిన శుభాకాంక్షలు తెలియచేశారు.

# బాలికల ఆత్మరక్షణకు మార్షల్ ఆర్ట్స్ విద్య ఎంతో అవసరం

## - కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ రాణి

*జనగామ రూరల్, మార్చి13 ప్రభాతవార్త :*

బాలికలకు ఆత్మరక్షణ కోసం మార్షల్‌ఆర్ట్స్ లాంటి విద్యలు ఎంతో అవసరమని అన్నారు. జనగామ కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయ స్పెషల్ ఆఫీసర్ రాణి జనగామ కేజిబివిలో బాలికల ఆత్మరక్షణ కోసం సర్వశిక్ష అభియాన్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా



ఆదేశాలతో జిసిడిఓ గౌసియాబేగం పర్యవేక్షణలో రాణి లక్ష్మీబాయి ఆత్మరక్ష ప్రశిక్షణ్ కార్యక్రమంతో విక్టరీ షోటోకాన్ కరాటే అకాడమీ మాస్టర్ ఓరుగంటి సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో మూడు నెలలుగా కరాటే, సెల్ఫ్ డిఫెన్స్‌లో శిక్షణ ఇచ్చారు. ఈ శిక్షణ ముగింపు కార్యక్రమం స్పెషల్ ఆఫీసర్ రాణి అధ్యక్షతన గురువారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాలికలు మూడు నెలల కాలంలో తీసుకున్న శిక్షణ ప్రతిరోజు సాధన చేయాలని కరాటే సెల్ఫ్‌డిఫెన్స్ వల్ల బాలికలకు మనో ధైర్యంతో పాటు ఆత్మరక్షణ, శరీర దృఢత్వం, మానసిక ప్రశాంతత లభిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమం ప్రవేశపెట్టినందుకు విద్యార్థులు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాష, జిసిడిఓ గౌసియా బేగం కరాటే మాస్టర్ సంతోష్ కుమార్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ శిక్షణ మూడు నెలలే కాకుండా నిరంతరం ఉండాలని విద్యార్థులు కోరారు. ఈ కార్యక్రమంలో యస్ఓ రాణి,కరాటే మాస్టర్ సంతోష్, పిఈటి మాధవి, ఉపాధ్యాయులు శ్రీలత,రాధిక తదితరులు పాల్గొన్నారు.

# వేసవిలో రైతులకు ఇబ్బందులు రావద్దు

*రఘునాథపల్లి, మార్చి13 ప్రభాతవార్త :*

వేసవికాలంలో నాణ్యమైన విద్యుత్తు సరఫరా చేసి రైతులకు ఎలాంటి



ఇబ్బందులు రాకుండా చూడాలని అన్నారు. గురువారం మండలంలోని కంచనపల్లి సబ్‌స్టేషన్‌ను డైరెక్టర్ ప్రాజెక్ట్ ఇంచార్జ్ సదర్‌లాల్, చీఫ్ ఇంజనీర్ రాజు చౌహాన్ పరిశీలించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ ప్రాజెక్ట్ ఇంచార్జ్ సదర్‌లాల్, చీఫ్ ఇంజనీర్ రాజు చౌహాన్ జనగామ డివిజనల్ ఇంజనీర్ లక్ష్మీనారాయణ రెడ్డి, ఏడిఈ అనిల్ తో కలిసి కంచనపల్లి సబ్ స్టేషన్‌కు 33 కె.వి ఆల్టర్నేట్ లైన్ పనులను, అదనపు బ్రేకర్ పనులను పరిశీలించి ఛార్జ్ చేశారు. కార్యక్రమంలో ఏఈ రాహుల్, సిబ్బంది ఉన్నా

# ప్రశాంత వాతావరణంలో హోలీపండుగ నిర్వహించుకోవాలి

*రఘునాథపల్లి, మార్చి13 ప్రభాతవార్త :*

ప్రశాంత వాతావరణంలో ఇతరులకు ఇబ్బందులు కలగకుండా హోలీ వేడుకలను జరుపుకోవాలని రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎడవెల్లి శ్రీనివాసరెడ్డి కోరారు. గురువారం ఆయన మాట్లాడుతూ హోలీ వేడుకల్లో సంప్రదాయ రంగులు వాడాలని, పండుగలు



సంతోషాన్ని నింపాలి కానీ విషాదాన్ని నింపకూడదన్నారు. యువకులు మద్యం మత్తులో వాహనాలు నడపవద్దని ఇతరులపట్ల అసభ్యంగా ప్రవర్తించవద్దన్నారు. లోతైన చెరువులలో కుంటాల్లో ఈత కొట్టడానికి వెళ్లవద్దని ఆయన సూచించారు. రూరల్ పరిధిలోని రఘునాథపల్లి, లింగాలఘున్పూర్, చిల్పూర్ మండల ప్రజలకు హోలీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

# జనగామ వార్త



జనగామ టౌన్, పాలకుర్తి,దేవరుప్పల,తరిగొప్పుల, లింగాలఘణపురం

# టిబిఎన్ఆర్‌కేఎస్ నూతన మండల కమిటీని ఎన్నిక

*బచ్చన్నపేట, మార్చి13 ప్రభాతవార్త :*

బచ్చన్నపేట మండలకేంద్రంలో టిబిఎన్ఆర్ కేఎస్ నూతన మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షులుగా కొమ్మగళ్ళ కృష్ణ వహించగా, ముఖ్యఅతిథిగా టిబిఎన్ఆర్ కేస్ జిల్లా అధ్యక్షులు తుడి అంజయ్య హాజరై మాట్లాడుతూ భవన నిర్మాణ రంగాల



కార్మికులు ఐక్యతతో పని చేయాలని, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రైవేట్ ఇన్సూరెన్స్ కంపెనీలకు అప్ప చెప్పకుండా ప్రభుత్వమే కార్మికులకు సంక్షేమ పథకాలు అందించాలని వెల్ఫేర్ బోర్డులో చైర్మన్‌ను భవన నిర్మాణ కార్మికున్నే కేటాయించాలని, 50 సంవత్సరాలు నిండిన ప్రతీ కార్మికునికి 5వేలరూపాయల పెన్షన్ ఇవ్వాలని ఈఎస్ఐ హాస్పటల్ సౌకర్యం కల్పించాలని, మీసేవ ద్వారా లేబర్ కార్డులను అందిస్తున్న సేవలను నిలిపివేయాలని వారుకోరారు. కార్యక్రమంలో అల్వాలఎల్లయ్య, దామర బాలనర్సయ్య, వేములవాడ వెంకటచారి, మేడిపల్లి వెంకటేష్, అధ్యక్షుడు జెర్రిపోరుల రాజు, మండలం ప్రధాన కార్యదర్శి తుడుం రాజ్‌కుమార్, ఉపాధ్యక్షులు కాసాల కరుణాకర్, గడ్డం అచ్చయ్య, బొడ్డుబాబు, ప్రచార కార్యదర్శులు, నిమ్మ కరుణాకర్‌రెడ్డి, జెర్రిపోతుల అంజయ్య,దేవి కరుణాకర్, కోశాధికారి కుకుడాల పుల్లయ్య, కార్యదర్శులు, కొన్నే రాములు, నామోజు శ్రీనివాస్, కర్రె రవికుమార్, కార్యవర్గ సభ్యులు, గణేష్,కనకయ్య కుక్కడాల పాండురంగం, మానపల్లి భూమయ,వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆశాకార్యకర్త కుటుంబానికి అండగా వైద్యసిబ్బంది

*రఘునాథపల్లి, మార్చి13 ప్రభాతవార్త :*

రఘునాథపల్లి మండలంలోని నిడిగొండ గ్రామానికి చెందిన ఆశా కార్యకర్త చిటకోడూరు మహేశ్వరి మృతి చెందగా మృతురాలి కుటుంబానికి మండల వైద్యాధికారి డాక్టర్ కమల్ హాసన్ ఆధ్వర్యంలో మండల ప్రాథమిక ఆరోగ్య



సిబ్బంది, ఆశా కార్యకర్తలు అందరూ కలిసి మహేశ్వరి భర్త పిల్లలకు గురువారం రూ.56వేల నగదు అందించారు. అదేవిధంగా వారి కుటుంబ సభ్యులను ఓదార్చి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ కమలహాసన్, విష్ణువర్ధన్ రెడ్డి, వైద్య సిబ్బంది ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పక్షులపై ప్రేమతో

*తరిగొప్పుల, మార్చి13 ప్రభాతవార్త :*

పక్షుల కిలకిల రాగాలు వింటే మనసుకు ఎంతో హాయిగా ఉంటుంది. అలాంటి కిచకిచరాగాలు వినే రోజులు అరుదుగా ఉంటాయేమో అనిపిస్తుంది.వాతావరణ మార్పులు, కాలుష్యం, తరంగాల శక్తి తదితర కారణాలతో పక్షులు అంతరించే పరిస్థితి ఏర్పడింది. ప్రస్తుతం భానుడు భగభగ మండిపోతుండడంతో ఎండలు అధికమై, పక్షులకు నీరు ఆహారం అందక అలమటిస్తున్నాయి. మానవతా హృదయంతో మండల కేంద్రానికి చెందిన కొండ కుమార్ అనే వ్యక్తి పక్షి జాతి అంతరించిపోకుండా వాటికి నీరు,దాణా అందిస్తూ, ప్రకృతిలో అవి కూడా ఒక భాగమేనని, మనసుకు ఎంతో ఆహ్లాదాన్ని అందిస్తాయని, తనలాగే అందరూ ఈ మండే వేసవిలో శాయశక్తుల పక్షులకు ఆహారాన్ని, నీరు అందించి పక్షి జాతి అంతరించిపోకుండా దోహదపడాలని కోరుతున్నాడు. మనిషికి మనిషి సహాయపడని ఈ రోజుల్లో తను చేస్తున్న ప్రయత్నానికి పలువురు మెచ్చుకుంటున్నారు.

# ఓంకార్, బిఎన్‌రెడ్డిల పేర్లను వాడితే ఉపేక్షించేది లేదు

**పార్టీ ఎదుగుదలను జీర్ణించుకోలేకనే అధినాయకత్వంపై ఆరోపణలు**

**– ఎంసిపిఐ(యు) డివిజన్ కార్యదర్శి మహ్మద్ రాజాసాహెబ్**




**నర్సంపేట, మార్చి 13, ప్రభాతవార్త** తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధులు అమరజీవి మద్దికాయల ఓంకార్, బిఎన్‌రెడ్డిల పేర్లను ఉప యోగిస్తూ పార్టీ బహిష్కృత అరాచకవాదులు ఎంసిపిఐ పేరులో చేస్తున్న అరాచక ఆగడాలను చూస్తూ ఉపేక్షించేది లేదని ఎంసిపిఐ(యు) డివిజన్ కార్యదర్శి మహ్మద్ రాజాసాహెబ్ వెల్లడించారు. పట్టణంలోని పార్టీ కార్యాలయం ఓంకార్ భవన్‌లో పార్టీ సీనియర్ నాగెల్లి కొమురయ్య అధ్యక్షతన ఏర్పాటు చేసిన డివిజన్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో డివిజన్ కార్యదర్శి రాజాసాహెబ్ హాజరై మాట్లాడుతూ అసెంబ్లీ టైగర్ అమరజీవి మద్దికాయల ఓంకార్ నాయకత్వంలో 1984 నుండి 2006 మధ్య కాలంలో మొదటగా ఎంసిపిగా వరంగల్ జిల్లాలో నర్సంపేట కేంద్రంగా ఏర్పడి అనతి కాలంలోనే ఓంకార్ ఉద్యమ సహచారులతో కలిసి ఎంసిపిఐగా దేశ వ్యాప్తంగా పార్టీని విస్తృతం చేయడంలో అసెంబ్లీ టైగర్ ఓంకార్ సఫలీకృతులు అయ్యారని, సైద్ధాంతిక విభేదాలతో చీలిన కమ్యూనిస్టు నాయకులను ఏకం చేసి వామపక్ష ఉద్యమాలను దేశంలో బలోపేతం చేయడానికి పార్టీ చివరన యూనిటీ అనే పదాన్ని జోడించారని, దీనిని పార్టీ నుండి బహిష్కరణకు గురైన పానుగంటి నర్సయ్య, సింగతి సాంబయ్య, మొగిళిచర్ల సందీప్, తదితర ఆర్థిక అరాచవాదులు పార్టీ ఎదుగుదలను జీర్ణించుకోలేక పార్టీ అధి నయకత్వంపై ఎంసిపిఐ పేరుతో నర్సంపేటలో ఏకమై తీవ్రమైన ఆరోపణలు చేయడం వారి దివాలా కోరు రాజకీయ రాక్షసత్వానికి నిదర్శనమన్నారు. అమర జీవి ఓంకార్, బీఎన్‌రెడ్డిల పేర్లను వాడే నైతిక హక్కు వారికి లేదన్నారు. అసత్య ఆరోపణలతో ప్రచారం చేసి పబ్బం గడుపుకోవాలని చూస్తే ప్రజాక్షేత్రంలో శిక్షలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు కుసుంబ బాబురావు, వంగల రాగసుధ, డివిజన్ సహాయ కార్యదర్శి కొత్తకొండ రాజమౌళి, మండల కార్యదర్శులు సింగతి మల్లికార్జున్, కలకొట్ల యాదగిరి, దామ సాబయ్య, మార్త నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# గిరిజనుల కొంగు బంగారం కొమ్మాల

**–శుక్రవారం నుంచి జాతర**



**దుగ్గొండి, మార్చి 13, ప్రభాతవార్త** గిరిజనుల ఆరాధ్య దైవమైన కొమ్మాల నర్సింహస్వామి జాతర శుక్రవారం నుంచి ప్రారంభం కావడంతో నర్సంపేట మండలంలోని పలు గ్రామాల గిరిజన, తండావాసులు నర్సింహస్వామికి గిరిజన భక్తులకు ఆరాధ్య దైవమై విలసిల్లుతున్న జిల్లా దేవస్థానాలలో ఒకటైన కొమ్మాల లక్ష్మీనర్సింహస్వామి జన్మస్థలం మండలంలోని తిమ్మంపేట అని పూర్వీకులు చెబుతారు. ఈ గ్రామం నడిబొడ్డున పురాతనమైన ఒక బురుజు ఉంది. దాని పక్కన రాతి విగ్రహ రూపంలో ఉన్న విగ్రహ ప్రతిష్ఠాపన జరిగింది. విగ్రహాన్ని దైవంగా భావించిన తిమ్మంపేట వాసులు గుడి కట్టించారు. దీంతో చుట్టు పక్కల గ్రామాల వారు ప్రతి సంవత్సరం హోలీ పర్వదినాన్ని పురస్కరించుకొని పూజలు నిర్వహించే వారు. రజక వృత్తిదారులు ఇంటింటికి తిరిగి పోగు చేసిన బట్టల మూటలను గుడిముందు పెట్టేవారు. ఇది గమణించిన నర్సింహస్వామి అపవిత్రత కలుగుతుందని భంగపడి ఇక్కడి నుంచి మూడు అడుగుల్లో కొమ్మాల గుట్టపై వెలిశాడన్నారు. తిమ్మంపేట శివారులో గల మూల బండపై ఒక్కడుగు రేకంపల్లి గ్రామ సమీపంలోని దొంగ చింత చెట్టువద్ద మరొక అడుగు వేసి, మూడో అడుగును కొమ్మాల గ్రామంలోని రాతిబండపై వేసి వెలిశాడని పూర్వీకులు చెబుతారు. జాతరకు తిమ్మంపేట గ్రామస్తులతో పాటు శివారులో గల నారాయణతండా, గిరిజనులు ప్రభబండ్లతో వచ్చి మొదట నర్సింహస్వామి గుడిచుట్టు కొమ్మాల నర్సింహస్వామి గోవిందా అంటూ మూడు సార్లు ప్రదిక్షణలు చేసి కొమ్మాలకు బయలుదేరుతారు. ప్రతి సంవత్సరం దసరా ఉత్సవాలలో భాగంగా గుడిపక్కన బురుజు వద్ద గొర్రె పోతును బలి ఇచ్చి ఆలయం ముందు జమ్మిచెట్టు పెట్టి పూజిస్తారు. ఇలా తిమ్మంపేటలో వెలిసి గుట్టపై వెలిసిన నర్సింహస్వామికి మొక్కులు తీర్చుకుంటున్నారు.

# రాష్ట్ర బడ్జెట్‌లో వ్యవసాయానికి 20 శాతం నిధులు కేటాయించాలి

**-ఏఐకేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేష్**




**నర్సంపేట, మార్చి 13, ప్రభాతవార్త** సమాజ మనుగడలో ప్రధాన భూమిక పోషిస్తున్న వ్యవసాయ రంగాన్ని నిర్వీర్యం చేస్తూ పాలకులు బడ్జెట్‌లో తగిన నిధులు కేటాయించకుండా కార్పొరేట్ వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తూ రైతుల సంక్షేమాన్ని విస్మరించడం ఆందోళన కలిగిస్తుందని ఏఐకేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేష్ అన్నారు. గురువారం అఖిల భారత రైతు సమాఖ్య(ఏఐకేఎఫ్) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నర్సంపేటలోని ఓంకార్ భవన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ 70 శాతం ప్రజలు వ్యవసాయ రంగంపై ఆధారపడి ప్రజలు జీవిస్తున్నప్పటికీ, వ్యవసాయ ఉత్పత్తులతో మనిషి బ్రతుకుతున్నప్పటికీ పాలకులకు మాత్రం రైతుల వ్యవసాయంపై పట్టింపు లేదన్నారు. పైగా ఆరుగాలం కష్టించి పండించిన పంటలను మధ్య దళారులు వ్యాపారులు సిండికేటై దోచుకుంటున్న పండిన పంటలకు సరైన ధరలేక తెచ్చిన అప్పులు తీరక అనేక అవస్థలు పడుతున్న రైతుల గోస ప్రభుత్వాలకు పట్టడం లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం 20 శాతం బడ్జెట్ వ్యవసాయ రంగానికి ఇవ్వాలని కోరారు. ఎన్నికల్లో చెప్పినట్లు రైతులకు ఇచ్చిన హామీలు అమలుకు ప్రత్యేక నిధులు కేటాయించి పూర్తి స్థాయిలో రెండు లక్షల రుణమాఫీ రైతులందరికి రైతు భరోసా, పత్తి, మిర్చి, వరి మొక్కజొన్నలకు క్వింటాకు వెయ్యి రూపాయలు తగ్గకుండా బోనస్, 55 సంవత్సరాలు నిండిన రైతులకు 5వేల పెన్షన్ ఇవ్వాలన్నారు. ఈ సమావేశంలో ఏఐకేఎఫ్ జిల్లా అధ్యక్షుడు మహమ్మద్ ఇస్మాయిల్, జిల్లా ప్రధాన కార్యదర్శి కుసుంబ బాబురావు, జిల్లా నాయకులు నాగెల్లి కొమురయ్య, ఐతం నాగేష్, సింగతి మల్లికార్జున్, కేశెట్టి సదానందం, గోనె రాంచందర్, బుడిమె సురేందర్, తదితరులు పాల్గొన్నారు.

# బాలాజీ టెక్నో స్కూల్‌లో ఎన్‌సిసి విద్యార్థుల ఎంపిక

**నర్సంపేట, మార్చి 13, ప్రభాతవార్త**

ఎన్‌సిసి విద్యార్థులకు క్రమశిక్షణ దేశభక్తి అలవడుతుందని అంతేకాకుండా ఉద్యోగాలలో రిజర్వేషన్లు కూడా ఉంటాయని బాలాజీ టెక్నో స్కూల్ ప్రిన్సిపాల్ పెరుమాండ్ల రాజేంద్రప్రసాద్ అన్నారు. లక్నేపల్లి శివారులోని బాలాజీ టెక్నోస్కూల్‌లో గురువారం జరిగిన 2025–26 విద్యా సంవత్సరానికి గాను ఎన్‌సిసి సెలక్షన్స్ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. ఈ కార్యక్రమానికి ఎన్‌సిసి టెన్త్ బెటాలియన్ ఆఫీసర్స్ హవల్దార్ విజయ్, దీపక్‌లు, బాలాజీ టెక్నో స్కూల్ ఎన్‌సిసి థర్డ్ ఆఫీసర్ ఎండి. రియాజుద్దీన్ ఆధ్వర్యంలో బాలాజీ టెక్నో స్కూల్ విద్యార్థులకు సెలక్షన్స్ నిర్వహించారు. 185 మంది విద్యార్థులు పాల్గొనగా అందులో 49 మంది విద్యార్థులను ఎన్‌సిసి అధికారులు అర్హులుగా ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు భవానీచంద్, పార్వతి, వినోద్, ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయులు విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.






# అఘాయిత్యానికి పాల్పడిన వ్యక్తి అరెస్టు

**చెన్నారావుపేట, మార్చి 13, ప్రభాతవార్త**



వితంతు మహిళపై అఘాయిత్యానికి పాల్పడిన వ్యక్తిని అరెస్టు చేసినట్లు పోలీసులు తెలిపారు. ఈ మేరకు స్థానిక చెన్నారావుపేట పోలీస్‌స్టేషన్‌లో నెక్కొండ సీఐ శ్రీనివాస్, ఎస్‌ఐ రాజేష్‌రెడ్డిలు వివరాలు వెల్లడించారు. మండలంలోని పాత ముగ్దుంపురం గ్రామంలో వితంతు మహిళపై ఇదే గ్రామానికి చెందిన పత్రిక విలేకరి అయినటువంటి ఆకుల అశోక్ అనే వ్యక్తి బుధవారం ఇంట్లో ఎవరు లేని సమయంలో సదరు ఒంటరి మహిళను బలత్కారం చేశాడన్నారు. దీనిపై మనస్థాపానికి గురైన మహిళ ఆత్మహత్య యత్నానికి పల్పాడిందన్నారు. బాధిత కుటుంబం ఇచ్చిన ఫిర్యాదుతో దీనిపై కేసు నమోదు చేసి త్వరితగతిన విచారణ చేయడం జరిగిందన్నారు. ఇందుకు బాధ్యుడైన నిందితుడు ఆకుల అశోక్‌పై హత్యాచారం కేసునమోదు చేసి రిమాండ్‌కు తరలించడం జరిగిందన్నారు.

# కోనాపురంలో పంట క్షేత్ర ప్రదర్శన

**చెన్నారావుపేట, మార్చి 13, ప్రభాతవార్త**



మండలంలోని కోనాపురం గ్రామంలో గురువారం మొక్కజొన్న పంట క్షేత్ర ప్రదర్శన చేపట్టారు. యూపిఎల్ ఆదిత్య సీడ్స్ వారు విత్తనాలను సాగుచేసిన తుమ్మలపల్లి రవీందర్ పంట చేనులో రైతులు క్షేత్ర ప్రదర్శనకు వెళ్లారు. పంటల సాగు విధానం చేపట్టాల్సిన సస్యరక్షణ చర్యలు వంటి అనేక అంశాలపై కంపెని బాధ్యులు రైతులకు అవగాహన కల్పించారు. రైతులకు తక్కువ పెట్టుబడితో దిగుబడి అధికంగా ఉంటుందని వారు వివరించారు. రైతుల ప్రయోజనాలు కాపాడేందుకు తమవంతు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ డిస్ట్రిబ్యూటర్‌లు బొద్దిరెడ్డి నర్సింహారెడ్డి, సంస్థ టీఎస్ఎం ప్రవీణ్‌గౌడ్, ఎండివో జి.మునేందర్, చింతం వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# పాముకాటు బాధితున్ని హుటాహుటిన ఆసుపత్రికి తరలించిన నెక్కొండ ఎస్ఐ

**నెక్కొండ, మార్చి 13, ప్రభాతవార్త**



పాముకాటు బాధితున్ని హుటాహుటిన నెక్కొండ ఎస్‌ఐ ఆసుపత్రికి తరలించిన సంఘటన నెక్కొండ మండలంలో గురువారం చోటు చేసుకుంది. మండలంలోని బొల్లికొండ గ్రామంలో మధ్యాహ్న సమయంలో బానోతు బాలాజీ తన వ్యవసాయ బావి పనుల వద్ద పనిచేస్తుంగా పాము కాటు వేయగా తీవ్ర ప్రాణాపాయ స్థితిలో ఉన్న అతనిని గమనించి 108 కాల్ చెయ్యగ అంబులెన్స్ అందుబాటులో లేకపోవటంతో నెక్కొండ ఎస్‌ఐ మహేందర్, పోలీస్ వాహనం ఎక్కించి నర్సంపేట ప్రభుత్వ హాస్పిటల్‌కి పంపించారు. దీంతో పలువురు ఎస్‌ఐని అభినందించారు.

# వధూవరులను ఆశీర్వదించిన నాయకులు

**ఖానాపురం, మార్చి 13, ప్రభాతవార్త**

మండలంలోని మనుబోతులగడ్డ గ్రామానికి చెందిన తేజావత్ రవీందర్ కుమారుడు తేజావత్ శ్రావణ్‌కుమార్ మౌనిక వధూవరులను మాజీ ఎంపిపి వేములపల్లి ప్రకాష్‌రావు, వైస్ చైర్మన్ వేనుకృష్ణ, మాజీ సర్పంచ్ వల్లెపు సోమయ్య, వల్లెపు శ్రీనివాస్, తేజావత్, బాబు, బానోతు శ్రీను, తేజావత్ ఈర్య, బానోతు ఈర్య, అజ్మీర శ్రీను, తేజావత్ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ఛలో మానుకోట సభను విజయవంతం చేయాలి

మహబూబాబాద్ టౌన్,మార్చి13,ప్రభాతవార్త: మహబూబాబాద్ ఎల్‌హెచ్‌పిఎస్ ఆధ్వర్యంలో ఈ నెల 29న గిరిజన హక్కుల సాధనకై నిర్వహించే ఛలో మానుకోట సభను విజయవంతం చేయాలని ఎల్‌హెచ్‌పిఎస్ జిల్లా అధ్యక్షుడు బోడ రమేష్‌నాయక్ కోరారు. గురువారం జిల్లా కోర్టు ఆవరణలో గిరిజన న్యాయవాదుల సమాఖ్య వ్యవస్థాపక అధ్యక్షులు భూక్య మోహన్‌నాయక్ ఆధ్వర్యంలో సంబందిత కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 12శాతం ఉన్న గిరిజనులు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి కీలకపాత్ర పోషించారని ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం పూర్తియినా గిరిజనుల అభివృద్ధి కోసం ఒక్కరూపాయి బడ్జెట్ విడుదల చేయాలన్నారు. లంబాడి సామాజిక వర్గంలో గెలిచిన ఎమ్మెల్యేల్లో ఒకరికి మంత్రిపదవి ఇవ్వాలన్నారు. లంబాడిల మాతృభాష అయిన గోర్ బోలిను గుర్తించి రాజ్యాంగంలోని 8వ షెడ్యుల్‌లో చేర్చాలన్నారు. కేంద్ర ప్రభుత్వం సమగ్ర కులగణన చేపట్టి రాష్ట్రంలో 12శాతం, కేంద్రంలో 14శాతం రిజర్వేషన్ కల్పించి రాజ్యాంగంలోని 9వ షెడ్యుల్‌లో చేర్చాలన్నారు. ఏజెన్సీ ప్రాంతాల్లో ఉన్న ఏజెన్సీ చట్టాలను 100శాతం అమలు చేయాలన్నారు. మైదాన ప్రాంతాలలో ఉన్న జిల్లాల్లో ఐటిడిఏలను



ఏర్పాటు చేసి గిరిజనులు అభివృద్ధి చెందేవిధంగా చూడాలన్నారు. అతిపెద్ద గిరిజన జిల్లా అయిన మహబూబాబాద్‌లో గిరిజన మ్యూజియంను ఏర్పాటు చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కొత్త రెవెన్యూ చట్టాన్ని వెంటనే అమలు చేసి గిరిజనులకు సంబందించిన భూములకు పట్టాదారు పాస్‌పుస్తకాలు ఇచ్చి గిరిజనుల భూములు కబ్జాకు గురికాకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు చక్రవర్తినాయక్, మున్నచౌహాన్‌నాయక్, సుమన్‌నాయక్, సురేష్‌నాయక్, జర్పుల సురేష్‌నాయక్, బాలాజినాయక్, సునీత, హతిరాంనాయక్, బోయి సాయినాయక్ తదితరులు పాల్గొన్నారు.

మహబూబాబాద్



వార్త

మహబూబాబాద్, తొర్రూరు

## హోళి పండుగను సాంప్రదాయ పద్ధతుల్లో జరుపుకోవాలి

### -బయ్యారం ఎస్సై తిరుపతి



**బయ్యారం,మార్చి13,ప్రభాతవార్త:** హోళీ పండుగను సాంప్రదాయ పద్ధతుల్లో, సహాజసిద్ద రంగులతో జరుపుకోవాలని బయ్యారం ఎస్సై తిరుపతి సూచించారు. గురువారం వారు మాట్లాడుతూ ప్రకృతిలో లభించే పర్యావరణానికి హాని కలిగించని రంగులను వినియోగించాలన్నారు. ఇతర వ్యక్తులపై బలవంతంగా రంగులు చల్లరాదని, మద్యం సేవించి వాహనాలు నడుపరాదని అన్నారు. బైక్‌లపై, కార్లలో గుంపులుగా తిరుగుతూ శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే వారిపై చట్టరిత్య చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. హోళి రంగులు చల్లుకున్న తర్వాత చెరువుల్లో, బావుల్లో స్నానాలు ఆచరించే సమయంలో జాగ్రత్తలు పాటించాలన్నారు. ముఖ్యంగా తల్లిదండ్రులు పిల్లలను గమనిస్తూ ఉండాలన్నారు. యువత అతివేగంగా వాహనాలను నడుపరాదని, ఎలాంటి సమస్యలు తలెత్తకుండా ప్రశాంతంగా జరుపుకోవాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో డయల్ 100కు సమాచారం అందించాలన్నారు. హోళి మీ జివితాల్లో రంగులు నింపాలని కోరుకుంటూ సిబ్బందికి, బయ్యారం ప్రజలకు హోళి పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు.

## హోళి వేడుకలను ప్రశాంతంగా జరుపుకోవాలి

### -మహబూబాబాద్ రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సర్వయ్య



**మహబూబాబాద్ బ్యూరో,మార్చి13,ప్రభాతవార్త:** హోళి వేడుకలను ప్రశాంతంగా జరుపుకోవాలని మహబూబాబాద్ రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సర్వయ్య తెలిపారు. గురువారం వారు మాట్లాడుతూ పర్యావరణానికి, చర్మానికి హానికలిగించని రంగులను మాత్రమే ఉపయోగించుకోవాలన్నారు. ఇతరులపై బలవంతంగా రంగులు చల్లవద్దని సూచించారు. ప్రజాస్థలాల్లో ప్రశాంతమైన వాతావరణంలో వేడుకలు నిర్వహించుకోవాలన్నారు. మద్యం సేవించి వాహనాలు నడుపరాదన్నారు. అత్యవసర సమయంలో సమీప పోలీస్ స్టేషన్‌కు గాని, డయల్ 100కు సమాచారం అందించాలన్నారు. ప్రేమ, ఐక్యత, సంతోషాన్ని విస్తరించేలా హోళి వేడుకలను జరుపుకోవాలన్నారు.

## ఘనంగా మొల్లమాంబ జయంతి వేడుకలు

మరిపెడ,మార్చి13,ప్రభాతవార్త:



మరిపెడ మున్సిపాలిటిలో గురువారం మొల్లమాంబ జయంతి వేడుకలను శాలివాహణ సంఘం భవన్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శాలి వాహన సంఘం మండల అధ్యక్షుడు కుదురుపాక రాజేందర్ మాట్లాడుతూ మొల్లమాంబ జీవితచరిత్ర, ఆమె రచించిన మొల్ల రామాయణం గురించి తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. మండలంలో కుమ్మరిసంఘం భవన్ ఏర్పాటు కోసం కృషిచేయాలన్నారు. సంఘం మండల ప్రధాన కార్యదర్శి దూగుట్ల వెంకన్న, మొల్లమాంబ విగ్రహ ఏర్పాటుకై కృషిచేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కొయ్యాడ రామాయ్య, రామచంద్రయ్య, పాలబిందెల సోమయ్య, రమేష్, విష్ణువర్ధన్, పుల్లయ్య, శ్రీశైలం, కృష్ణ, అశోక్, ఉమేష్, చందన్, సతీష్, యుగేందర్, హరీష్, కృష్ణ, ఆయా గ్రామాల సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## గోవింద్ దశదిన కర్మలో పాల్గొన్న ఎమ్మెల్సీ సత్యవతిరాథోడ్

కురవి,మార్చి13,ప్రభాతవార్త:



మండలంలోని పెద్దతండాకు చెందిన మాజీ ఉపసర్పంచ్ గుగులోతు విజయ్ కుమారుడు, ఎమ్మెల్సీ సత్యవతిరాథోడ్ మేనల్లుడు గోవింద్ ఇటీవల ప్రమాదవశాత్తు మరణించగా గురువారం నిర్వహించిన దశదిన కర్మలో సత్యవతిరాథోడ్ పాల్గొని గోవింద్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఆమె వెంట మాజీ జెడ్పిచైర్మన్ ఆంగోతు బిందు, మాజీ సర్పంచ్ వనజశ్రీరామ్‌నాయక్, ఆంగోతు శ్రీకాంత్‌నాయక్, బోడ శ్రీనునాయక్, మల్సూర్ తదితరులు ఉన్నారు.

## పట్టుదల ఉంటే లక్ష్యం నెరవేరుతుంది

### -గ్రూప్-2లో 25వ ర్యాంక్ సాదించిన ఎస్సై శివను

### -సన్మానించిన జిల్లా ఎస్పి సుధీర్‌రాంనాథ్‌కేకన్



**మహబూబాబాద్ బ్యూరో,మార్చి13,ప్రభాతవార్త:** పట్టుదల, క్రమశిక్షణ, కఠిన సాధన ఉంటే ఎంతటి లక్ష్యాన్ని అయినా సాదించవచ్చని మహబూబాబాద్ జిల్లా ఎస్పి సుధీర్‌రాంనాథ్‌కేకన్ అన్నారు. గ్రూప్-2 పరీక్షలో ప్రతిభ కనబర్చి 25వ ర్యాంక్ సాదించిన మహబూబాబాద్ టౌన్ ఎస్సై శివను గురువారం సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ టౌన్ ఎస్సైగా శివ విధులు నిర్వహిస్తూ చదువుపై ఆసక్తి కనబర్చి ఉన్నత ర్యాంక్ సాదించడం ఇతర పోలీస్ అధికారులకు ప్రేరణగా నిలుస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏ.ఆర్ డిఎస్పి శ్రీనివాస్, ఐటిసెల్ ఇన్‌స్పెక్టర్ నరేందర్, ఎస్.బి ఇన్‌స్పెక్టర్ చంద్రమౌళి, డిసిఆర్‌బి ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ,టౌన్ సిఐ దేవేందర్, ఆర్.ఐలు నాగేశ్వర్‌రావు,అనిల్‌లు పాల్గొన్నారు.

## బార్యను చంపిన భర్త అరెస్ట్

కురవి/సీరోలు,మార్చి13,ప్రభాతవార్త:



మండలంలోని మాంజతండాలో మాలోతు బాలు ఇంట్లో వంటచేయలేదని బార్యను హతమార్చగా కేసునమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్న పోలీసులు గురువారం నిందితుడు మాలోతు బాలును అదుపులోకి తీసుకున్నట్లు మరిపెడ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ రాజ్‌కుమార్‌గౌడ్ తెలిపారు. నిందితుడు బాలును అరెస్ట్ చేసి జ్యూడిషియరి రిమాండ్‌కు తరలించినట్లు పెర్కొన్నారు.

## హోళి ప్రశాంతవాతావరణంలో జరుపుకోవాలి

**కురవి,మార్చి13,ప్రభాతవార్త:** కురవి మండల ప్రజలు హోళి వేడుకలను ప్రశాంతమైన వాతావరణంలో జరుపు కోవాలని కురవి ఎస్సై సతీష్ గురువారం తెలిపారు. హోళి సందర్భంగా ప్రయాణికుల వాహనాలు ఆపి చందాలు వసూలు చేయవద్దని, ఎవరైనా బలవంతపు వసూళ్లకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## కంటిలో నలకలు పడకుండా జాగ్రత్తగా చూసుకోవాలి

**దుగ్గొండి, మార్చి 13, ప్రభాతవార్త** కంటిలో నలకలు పడకుండా చాలా జాగ్రత్తగా చూసుకోవాలని ఆర్‌బిఎస్‌కే డా.రవీందర్, ప్రిన్సిపాల్ ఓదెల మల్లయ్య మండలంలోని గిర్నిబావి మహాత్మగాంధీ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలలో గురువారం ప్యారాఆప్తలమిక్ అధికారి రాజేందర్ రెడ్డి, నర్సంపేట జనరల్ ఆసుపత్రి ప్రొఫేసర్ శ్రీధర్‌రెడ్డిల ఆధ్వర్యంలో విద్యార్థులకు కంటి పరీక్షలు చేసి అనంతరం ఆరుగురు విద్యార్థులకు కళ్లజోళ్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు కళ్లను జాగ్రత్తగా చూసుకోవాలన్నారు. కళ్లజోళ్లను పెట్టుకొని చదువుకోవాలన్నారు. కళ్లలో దుమ్ము పడితే నీళ్లతో శుభ్రంగా కడుక్కోవాలన్నారు. కళ్లజోళ్లు పెట్టుకుంటే చూపుల్లో చాలా చురుకుతనం విద్యార్థులకు పలు అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డా.మృదుల, ఏఎన్‌ఎం దివ్య, శారద తదితరులు పాల్గొన్నారు.

## వదూవరులను ఆశీర్వదించిన నెక్కొండ మార్కెట్ చైర్మన్

**నెక్కొండ, మార్చి 13, ప్రభాతవార్త** నెక్కొండ పట్టణ కేంద్రానికి చెందిన రాయరాకుల రాజుకుమార్- సహన నూతన వదూవరులను నెక్కొండ మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్‌రెడ్డి, రామాలయ కమిటీ చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్‌రెడ్డిలు ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు సింగం ప్రశాంత్, నర్సంపేట కోర్టు ఏజీపీ బండి శివకుమార్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షురాలు రామారపు శిరీష-రాము, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొల్లి వెంకటసుబ్బారెడ్డి, ఈదునూరి సాయికృష్ణ, యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు ముదద్రబోయిన శ్రీకాంత్, సోషల్ మీడియా కన్వీనర్ రావుల తిరుపతిరెడ్డి, మెట్టు నర్సింహారెడ్డి, ఈదునూరి ప్రభాకర్, మువ్వ వెంకటేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# సుధాకర్ రావు సేవలు చిరస్మరణీయం

*తొర్రూరు,మార్చి 13,ప్రభాతవార్త*

మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ఎన్.సుధాకర్ రావు పాలకుర్తి (పాత చెన్నూరు) నియోజకవర్గానికి చేసిన సేవలు చిరస్మరణీయమని తొర్రూరు మాజీ సర్పంచ్,కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకులు పెదగాని సోమయ్య అన్నారు.మాజీ ఎమ్మెల్యే డాక్టర్ నెమురు గొమ్ముల సుదాకర్ రావు ప్రథమ వర్ధంతి కార్యక్రమం అభిమానుల ఆధ్వర్యంలో గురువారం డివిజన్ కేంద్రంలోని విశ్రాంతి భవనంలో ఘనంగా నిర్వహించారు,ఆయన చిత్రపటం వద్ద పుష్పాంజలి ఘటించారు.వర్ధంతి కార్యక్రమంలో భాగంగా మహా అన్నదాన కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా పెదగాని సోమయ్య మాట్లాడుతూ చెన్నూరు నియోజవకర్గ (ప్రస్తుత పాలకుర్తి) శాసనసభ్యుడిగా పనిచేసిన సుధాకర్ రావు నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేశారన్నారు.పాలకుర్తి నియోజకవర్గంలో అనేక అభివృద్ధి పనులు చేపట్టి ప్రజల గుండెల్లో నిలిచాడని తెలిపారు.గిరిజన తండాలకు,మారుమూల గ్రామాలకు రహదారులేర్పాటు,వందల కోట్లతో అనేక అభివృద్ధి పనులు చేపట్టిన ఘనత సుధాకర్ రావు కే దక్కిందన్నారు.తండ్రి మాజీ మంత్రి యతి రాజారావు రాజకీయ వారసుడిగా రంగంలోకి వచ్చిన సుధాకర్ రావు విలువలతో కూడిన రాజకీయాలు చేశాడని తెలిపారు.వైద్యునిగా ఈ ప్రాంత ప్రజల ఆరోగ్య పరిరక్షణకు పాటుపడ్డాడని గుర్తు చేశారు.మంచి రాజకీయలు కోరుకునే సమాజానికి,మంచి ఆరోగ్యం ఆశించే ప్రజా బహుళయానికి



సుదాకర్ రావు లేని లోటు తీరనిదని తెలిపారు.ప్రజానాయకుడు మృతిచెందినా ఆయన చేసిన సేవలు ప్రజల గుండెల్లో చిరస్తాయిగా నిలిచిపోయాయని తెలిపారు.సుధాకర్ రావు అభిమానుల ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాల పరంపర కొనసాగిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ మాజీ గవర్నర్ డాక్టర్ రాజేందర్ రెడ్డి,రూరల్ డెవలప్మెంట్ కమిషనర్ చైర్మన్ వెంకట నారాయణ గౌడ్,సిపిఐ నాయకులు తమ్మెర విశ్వేశ్వరరావు,సిపిఐ (ఎంఎల్) నాయకులు కొత్తపల్లి రవి,సిపిఎం నాయకులు బొల్ల అశక్షక్,బిజెపి నాయకులు అలిసేటి రవిబావు,సుదాకర్ రావు అభిమానులు,దఅన్నదాతలు బొమ్మన బోయిన వెంకన్న యాదవ్,మిట్టకోల లక్ష్మణ్,గుంజి నరసింహులు,కొదునూరు సధాకర్,ధారావత్ బీమా నాయక్,వెల్లురు మల్లేశం,బసనబోయిన ఐలయ్య,కందగట్ల సోవ ్శేఖర్,జటీల్,కుమార్ యాదవ్,భాస్కరాచారి తదితరులు పాల్గొన్నారు.

# ఎండుతున్న పంటపొలాలు

*చిన్నగూడూరు,మార్చి13,ప్రభాతవార్త*

మండలంలోని విస్సంపల్లి, తుమ్మలచెరువు తండా గ్రామాల పరిధిలో దాదాపు 10ఎకరాలు సాగుచేసిన వరి పంటపొలానికి సరిపడా సాగునీరు అందకపోవడంతో పొలం ఎండిపోయి బీటలువారింది. దీంతో రైతులు చేతికందాల్సిన పంట నీరు అందక ఎండిపోవడంతో పశువులను మేపాల్సి వచ్చిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఒక ఏకరానికి రూ.20నుండి 30వేల వరకు ఖర్చు వచ్చిందని ఇంకొక్క 20రోజుల్లో పంట చేతికి వస్తుందనుకున్న సమయంలో కాలువల ద్వారా మా చెరువులోకి నీరు రాకుండా పక్క గ్రామస్థులు ఇబ్బందులు పెడుతున్నారని ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు ఎండిపోతున్న పంటపొలాలకు నీరు అందించేలా చూడాలని కోరుతున్నారు.

## రైతు:బొమ్మ శ్రీశైలం

విస్సంపల్లి గ్రామానికి చెందిన రైతు పచ్చటి పంటపొలాలు నీరు లేక ఎండిపోయి బీటలు వారుతున్నాయని పక్కనే ఉన్న కాలువ నుండి నీరు తెచ్చుకోవడానికి ప్రయత్నం చేసినా లక్ష్మతండా వాసులు మా చెరువులోకి



నీరు రాకుండా అడ్డుకట్ట వేస్తున్నారని వారం రోజులు నీళ్ల వస్తే చెరువులోకి నీళ్లు చెరుతాయని పొలాలు బీర్రుపొట్టలో ఉన్నాయని రైతు బొమ్మ శ్రీశైలం వాపోయారు. మా పంటపొలాలకు సాగునీరు అందడంలేదని చెప్పిన ఎవరు పట్టించుకోవడంలేదని, ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి పంటపొలాలకు కాలువల ద్వారా నీరు అందించాలని సగం పొలమైన పారుతుందని రైతు ఆవేదన వ్యక్తం చేశారు.

# బిఅర్ఎస్ బహిరంగ సభను విజయవంతం చేయాలి

## మాజీ ఎమ్మెల్యే

*నెల్లికుదురు,మార్చి 13, ప్రభాతవార్త*

ఏప్రిల్ 27న బిఅర్ఎస్ పార్టీ ఆధ్వన్యంలో నిర్వహించే బారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని మానుకోట మాజీ శాశనసభ్యులు బానోతు శంకర్‌నాయక్ పిలుపునిచ్చారు.గురువారం మండల కేంద్రంలోని బిఅర్ఎస్ పార్టీ కార్యాలయంలో బిఅర్ఎస్ పార్టీకి సంబందించిన 2025వ సంవత్సరపు క్యాలేండర్‌తోపాటు డైరీని మండల పార్టీ అద్యక్షులు పరుపాటి వెంకట్‌రెడ్డి,మాజీ ఎంపిపి ఎర్రబెల్లి మాదవినవీన్‌రావు,మాజీ జడ్పిటీసి మేఖపోతుల శ్రీనివాస్‌రెడ్డి,నాయకులు,కార్యకర్తలతో మాజీ ఎమ్మెల్యే కలిసి ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో పార్టీ శ్రేణులు బత్తిని అనీల్‌గౌడ్,గుండా వెంకన్న,పొనుగోటి దేవేందర్‌రావు,కాసం వెంకటేశ్వర్‌రెడ్డి,బోజ్యా నాయక్,పులి రామచంద్రు,టాన్‌సింగ్,బొల్లు మురళి,పెరుమాండ్ల



ఉపేందర్,యాది రాజు,ఎచ్ అశ్వీన్,వీరగాని మల్లేష్,విధ గ్రామాల మాజీ సర్పంచ్‌లు,ఎంపిటీసిలు,వివిద గ్రామాల పార్టీ అధ్యక్ష,కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# తొర్రూరు వార్త

## బడ్జెట్ లో విద్యారంగానికి నిధులు కేటాయించాలి

*మార్చి 13 ప్రభాతవార్త*



బడ్జెట్ లో విద్యారంగానికి 15!! నిధులు కేటాయించాలని ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గంధం సాంబరాజు అన్నారు. మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ సత్యనారాయణ స్వామికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూవచ్చే ఆర్థిక సంవత్సరానికి ప్రవేశ పెట్టబోయే రాష్ట్ర బడ్జెట్ లో విద్యారంగానికి 15!! నిధులు కేటాయించాలని ఏబీవీపీ రాష్ట్ర శాఖ డిమాండ్ చేస్తున్నది.విద్యారంగంలో సమూల మార్పులు తీసుకొస్తామని,అధిక నిధులు కేటాయించి విద్యారంగ అభివృద్ధి కి కృషి చేస్తామని అనేక హామీలిచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ సర్కార్ విద్యారంగంపై సవితితల్లి ప్రేమ చూపిస్తున్నది. గత సంవత్సర బడ్జెట్ లో కేవలం 7!! నిధులే కేటాయించి, వాటిని కూడా పూర్తిగా విడుదల చేయలేదు.అని అన్నారువెంటనే పరిష్కరించకపోతే రానున్న రోజుల్లో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమం లో పల్లె రాజేష్ గౌడ్ పాల్గొన్నారు

## ఎంజీఎం హైస్కూల్లో ముందస్తు హోళి సంబురాలు

*గణపురం మార్చి 13 ప్రభాతవార్త*



మండలంలోని చెల్పూర్ ఎంజీఎం పాఠశాలలో ముందస్తు హోలీ సంబరాలను ఘనంగా నిర్వహించారు. వివిధ రకాల రంగులు పూలతో విద్యార్థిని, విద్యార్థులు సాంప్రదాయ బద్ధంగా ఒకరికొకరు ఆపాదించుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ గ్యాదంగి సతీష్ మాట్లాడుతూ హోళి పండుగను భారతదేశ ప్రజలు ప్రతి ఏటా పాల్గుణ మాసంలో పౌర్ణమి రోజు జరుపుకుంటారని హోళి అనగా అగ్ని లేదా అగ్నితో పునీతమైనదని, ఈరోజు రంగులు, పూలు చల్లుకోవడం ద్వారా ప్రేమ, సౌభాగ్యాలు వెల్లివిరిస్తాయని, చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తుగా హోళి కి ముందు రోజు కాముని దహనం పేరుతో చలిమంటలు వేయడం ఆనవాయితీ అని, సుఖం, దుఃఖం, సంతోషం, విచారం వీటన్నింటి మేలు కలయికే మన ఈ రంగుల జీవితం అని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు గ్యాదంగి తిరుపతి గ్యాదంగి రమాదేవి, సిలువేరు శ్రీనివాస్, ప్రిన్సిపల్ మధుకర్ ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు

# బయ్యక్కపేట మేడారంలో వెదురు సొసైటీలకు వెదురు అందచేత

*ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో*

ములుగు జిల్లా బయ్యక్కపేట వెదురు డిపోలో జంగాలపల్లి వెదురు పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు ఏకుల ధనంజయ వెదురు తీసుకున్న సందర్భంగా లారీలను పూజ చేసి మేదరి సంఘం రాష్ట్ర అధ్యక్షులు జోర్రిగల శ్రీనివాస్ ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎంతో కాలంగా ఎదురు చూస్తూ ఎన్నో వినతులు, ఎన్నో పోరాటలాల ఫలితంగా వెదురు సొసైటీలకు సబ్సిడితో కూడిన వెదురును తెలంగాణ రాష్ట్రంలో ప్రథమంగా జంగాలపల్లి వెదురు పారిశ్రామిక సహకార సంఘానికి బయ్యక్కపేట వెదురు డిపో నందు ఇవ్వడమైనదన్నారు.దీనిని రాష్ట్ర మేదరి మహేంద్ర సంఘం విజయంగా భావించాలని కోరారు. ఇప్పుడు సొసైటీలకు వెదుర్లు ఇప్పించుకోవడం గొప్ప విజయంగా భావిస్తున్నామని, పనిచేసే నాయకుడు విజయం కోసం పరిగెడతాడని, పనిచేసే వాళ్లకు సహకరించాలని రాష్ట్ర మేదరులను కోరారు. వెదురు సొసైటీల రాష్ట్ర అధ్యక్షులు తుమ్మల శ్రీనివాస్ మాట్లాడుతూ... రాష్ట్రంలో ఉన్న అన్ని సొసైటీలో రెన్యువల్ చేయించుకుని వెదుర్లు తెచ్చుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి హనుమంత్, హనుమకొండ జిల్లా అధ్యక్షులు ప్రతాపగిరి శ్రీనివాస్, ప్రతాపగిరి యాదగిరి, కుమార్ మహేంద్ర, హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి సుధీర్ కుమార్, ములుగు జిల్లా సన్నఘ అధ్యక్షులు ఏకుల ధనంజయ, ప్రధాన కార్యదర్శి మహేందర్, సతీష్, రాజేందర్, నవీన్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొని వెదురు పారిశ్రామిక సహకార సంఘాలకు వెదురు కేటాయించిన సందర్భంగా అందరూ హర్షం వ్యక్తం చేస్తూ వెదురు పారిశ్రామిక సహకార సంఘాలకు వెదురు కేటాయించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేయడం జరిగిందని జోర్రిగల శ్రీనివాస్ ప్రకటించారు.



# తలంబ్రాల బియ్యంతో నగర సంకీర్తన

*గూడూరు, మార్చి 13, ప్రభాతవార్త*

శ్రీరామనామ జపంతో గురువారం రాత్రి పట్టణంలోని ప్రధాన వీధుల్లో భక్తులు నగర సంకీర్తన నిర్వహించారు. శ్రీరామనవమిరోజు భద్రాచల పుణ్యక్షేత్రంలో నిర్వహించి శ్రీసీతారామచంద్రస్వామి కళ్యాణోత్సవానికి తరలించేందుకు గూడూరులో సిద్ధం చేసిన గోటి తలంబ్రాల బియ్యంతో ఈ నగర సంకీర్తన నిర్వహించారు. రాములవారి కళ్యాణోత్సవంలో గోటి



తలంబ్రాల బియ్యానికి ప్రత్యేకత ఉంటుంది. శ్రీరామనవమికి ముందు వివిధ ప్రాంతాల నుండి గోటితో ఒలిచిన బియ్యాన్ని తలంబ్రాల కోసం భద్రాచలం తరలిస్తారు. ఇందులో భాగంగా గూడూరులో కూడా గత సంవత్సరం నుండి గోటి తలంబ్రాల బియ్యం తరలింపు ప్రక్రియ కొనసాగిస్తున్నారు. ఈ సారి కూడా తలంబ్రాల బియ్యం కొరకు గత నెల 24 నుండి హిందూ జాగరణ సమితి ఆధ్వర్యంలో స్థానిక శ్రీలక్ష్మీనారాయణస్వామి ఆలయ ప్రాంగణంలో ధాన్యాన్ని గోటితో ఒలిచే కార్యక్రమాన్ని చేపట్టారు. పట్టణానికి చెందిన పలువురు మహిళా భక్తులతో పాటు చిన్నపిల్లలతో సహ ఈ యజ్ఞంలో పాలు పంచుకున్నారు. బియ్యం ఒలిచే కార్యక్రమం బుధవారం నాటితో ముగించిన భక్తులు ఒలిచిన తలంబ్రాల బియ్యంతో గురువారం రాత్రి నగర సంకీర్తన చేపట్టారు. ఈ ఊరేగింపు లక్ష్మీనారాయణస్వామి ఆలయం నుండి ప్రారంభించి ప్రధాన వీధుల్లో కొనసాగించారు. తలంబ్రాల బియ్యంతో భక్తులు శుక్రవారం భద్రాచలం వెళ్లనున్నారు. ఈ నగర సంకీర్తన కార్యక్రమంలో అర్చకులు వేణుగోపాలచార్యులు, నరేష్‌శాస్త్రి, కందాల రమణ, రాజుశాస్త్రి, సేవికా సమితి ప్రతినిధి పింగిలి స్వరూప తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఎఫ్ఐ పూర్వ విద్యార్థులు తరలిరావాలి

*గూడూరు, మార్చి 13, ప్రభాతవార్త*

ఎస్ఎఫ్ఐలో పని చేసిన పూర్వ విద్యార్థులందరూ ఈనెల 23న హన్మకొండలో జరిగే సమ్మేళన కార్యక్రమానికి పెద్దెత్తున తరలిరావాలని ఉమ్మడి వరంగల్ పూర్వ ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు బానోతు లక్ష్మణ్‌నాయక్ కోరారు. ఈమేరకు గురువారం స్థానికంగా ఏర్పాటు చేసిన



కార్యక్రమంలో సమ్మేళనానికి సంబంధించిన వాల్‌పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల సమస్యలపై గతంలో ఎస్ఎఫ్ఐలో పోరాడిన విద్యార్థినాయకులు పలు కేసులను ఎదుర్కొంటున్నారన్నారు. వారందరు మళ్లీ కలిసేందుకు ఈనెల 23న హన్మకొండలోని కాళోజీ కళాక్షేత్రంలో ప్రత్యేక సమ్మేళన కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ పూర్వ నాయకులు బానోతు రాజన్, మంగ మహేందర్, బట్టు సురేందర్, బోడ వీరన్న, అశోక్, మధు, సురేష్ పాల్గొన్నారు.

# అంగన్వాడీ కేంద్రంలో స్వయంపాలన

*గూడూరు, మార్చి 13, ప్రభాతవార్త*

రెగ్యులర్ పాఠశాలల్లోనే కాకుండా అంగన్వాడీ కేంద్రాల్లో కూడా స్వయంపరిపాలనా దినోత్సవాన్ని నిర్వహించి తమ ప్రత్యేకతను చాటుకుంటున్నారు. ప్రీప్రైమరీ పాఠశాలలుగా నిర్వహిస్తున్న అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులకు అక్షరాలు నేర్పడంతో పాటు ప్రాథమికస్థాయి పుస్తకాలను కూడా చదివిస్తారు. అలాంటి చిన్నారులు ఉండే స్థానిక ఓ అంగన్వాడీ కేంద్రంలో గురువారం స్వయంపరిపాలనదినోత్సవాన్ని నిర్వహించారు. గూడూరు ప్రాథమిక పాఠశాల ప్రాంగణంలో నిర్వహిస్తున్న



చిట్యాలగడ్డ అంగన్వాడీ కేంద్రంలో నిర్వహించిన స్వయంపాలనలో అందులో లబ్ధిదారుగా ఉన్న పర్వతోజు గోమతి అనే చిన్నారి అంగన్వాడీ టీచర్ పాత్ర పోషించి పలువురిని ఆకట్టుకుంది. అంగన్వాడీ టీచర్ ఉమ ఆధ్వర్యంలో ఈ స్వయంపాలన దినోత్సవం నిర్వహించారు.

# విద్యార్థులకు టై బెల్టుల అందజేత

*కేసముద్రం, మార్చి 13, ప్రభాతవార్త*

మండలంలోని ఉప్పరపల్లి ప్రాథమిక పాఠశాల విద్యార్థి గంధం రియాన్స్



పుట్టినరోజు సందర్భంగా అతని తల్లిదండ్రులు ఆ పాఠశాల విద్యార్థులకు టైలు, బెల్టులు, షూలు బహుకరించారు. ఈమేరకు విద్యార్థి తల్లిదండ్రులు సతీష్, మమతలు మాట్లాడుతూ తోటి విద్యార్థుల మధ్య పాఠశాలలో తమ కుమారుడి జన్మదిన వేడుక జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. కాంప్లెక్స్ హెచ్ఎం సూర్యనారాయణ మాట్లాడుతూ దాతలు అందించే సదుపాయాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకొని కష్టపడి చదువుకోవాలని కోరారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం నెహ్రూ, ఉపాధ్యాయులు సురేష్, ప్రవీణ్, సరళదేవి పాల్గొన్నారు.

# కేయూ పురుషుల బాల్ బ్యాడ్మింటన్ జట్టుఎంపిక

*ఎడ్యుకేషన్ కేయూ, మార్చి 13 ప్రభాతవార్త :*

కాకతీయ యూనివర్సిటీ సౌత్‌జోన్ ఇంటర్ యూనివర్సిటీ బాల్



బ్యాడ్మింటన్ పురుషుల జట్టును ఎంపిక చేసినట్లు క్రీడా కార్యదర్శి ఆచార్య వై.వెంకయ్య గురువారం ఒక ప్రకటనలు తెలిపారు. కర్ణాటకలోని బెంగుళూరు నార్త్ యూనివర్సిటీలో జరిగే పోటీలలో ఈ జట్టు పాల్గొంటుందని వారు తెలిపారు. క్రీడాకారులను కేయూ ఉపకుల పత్తి ఆచార్యకే ప్రతాప్ రెడ్డి రిజిస్ట్రార్,ఆచార్య వి.రామచంద్రం అభినందించారు.

# రాష్ట్ర బడ్జెట్లో యూనివర్సిటీకు అధికనిధులు కేటాయించాలి

*ఎడ్యుకేషన్ కేయూ, మార్చి 13 ప్రభాతవార్త :*

విద్యారంగానికి బడ్జెట్లో అధిక నిధులు కేటాయించాలని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టబోయే బడ్జెట్లో యూనివర్సిటీలకు అధిక నిధులు కేటాయించాలని తెలంగాణ ఆల్ యూనివర్సిటీస్ కాంట్రాక్ట్ టీచర్స్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ డాక్టర్ శ్రీధర్ కుమార్ లోధ్ డిమాండ్ చేశారు. గురువారం యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో డాక్టర్ శ్రీధర్‌రావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో విద్యారంగానికి



సక్రమంగా కేటాయించలేదు. అలా కాకుండా తెలంగాణ రాష్ట్రం ప్రవేశపెట్టబోయే 2025-26 బడ్జెట్‌లో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టబోయే బడ్జెట్లో 20శాతం నిధులు విద్యారంగానికి కేటాయించాలని, 12 యూనివర్సిటీలకు బ్లాక్ గ్రాంట్ 1700 కోట్ల రూపాయలు కేటాయించాలని, ప్రగతిపద్దు కింద మరో 5వేలకోట్ల రూపాయలు కేటాయించాలని, కాకతీయ విశ్వవిద్యాలయానికి 180 కోట్ల రూపాయలు బ్లాక్ గ్రాండ్ ఇవ్వాలని ప్రగతిపద్దు కింద మరో 500కోట్ల రూపాయలు కేటాయించాలని డిమాండ్ చేశారు. అట్లాగే యూనివర్సిటీ కాంట్రాక్ట్ అధ్యాపకులు అందర్నీ రెగ్యులరైజ్ చేయాలని, పార్ట్ టైం అధ్యాపకుల్ని కాంట్రాక్ట్ అధ్యాపకులుగా మార్చాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో డాక్టర్ లక్ష్మీనారాయణ, డాక్టర్ దాసు, డాక్టర్ సదానందం, డాక్టర్ దేవేంద్రచారి, డాక్టర్ శ్రీధర్‌రావు పాల్గొన్నారు.




# మంద కొమరమ్మ జ్ఞాపకార్థం అన్నదానం

*ఎడ్యుకేషన్ కేయూ, మార్చి 13 ప్రభాతవార్త :*

మంద కొమరమ్మ 11వ వర్ధంతి సందర్భాన్ని పురస్కరించుకొని వారి జ్ఞాపకార్థం గురువారం నగరంలోని కాకతీయ యూనివర్సిటీ ప్రక్కన గల



పట్టణ నిరాశ్రయుల ఆశ్రమంలో అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా మంద కొమరమ్మ కొమురయ్య సేవాసమితి వ్యవస్థాపక అధ్యక్షుడు మంద శ్యామ్ మాట్లాడుతూ సేవాసమితి ఆధ్వర్యంలో విస్తృతంగా అనాథలకు అభాగ్యులకు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని, సేవాభావాన్ని సంస్థ ద్వారా చాటి చెబుతామన్నారు. ఈ కార్యక్రమంలో మంద సికిందర్, శ్రీకాంత్, కుమార్ యాదవ్, సునీల్, ఎండి గౌస్ పాషా, సింగారపు సుశీల్, ఆనందరావు, ఆశ్రమ నిర్వాకురాలు మంద మమత తదితరులు పాల్గొన్నారు.

# త్రాగునీరు, సాగునీరు నర్సరీలపైన సమీక్ష

*పర్వతగిరి, మార్చి 13, ప్రభాతవార్త*

త్రాగు నీరు సాగునీరు నర్సరీలపైన మండల ప్రత్యేకాధికారి నీరజ అన్ని గ్రామాల ప్రత్యేకాధికారులతో మండల ప్రజా పరిషత్ సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాలలో స్పెషల్ ఆఫీసర్లు పంచాయతీ కార్యదర్శులు ఫీల్డ్ అసిస్టెంట్‌లతో త్రాగునీరు, సాగునీరు, నర్సరీలపైన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల ప్రత్యేకాధికారి నీరజ మాట్లాడుతూ రానున్న వేసవి కాలంలో అన్ని గ్రామాల్లో త్రాగునీటి సమస్య లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామాల్లో బోర్ల అన్ని రిపేర్లు చేయించి ఉంచాలని కోరారు. అలాగే మిషన్ భగీరథ నీళ్ల సరఫరాలో ఏమైనా సమస్యలు ఉంటే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# విద్యార్థుల ముందస్తు హోలీ

*కేసముద్రం, మార్చి 13, ప్రభాతవార్త*

స్థానిక శ్రీ వివేకవర్ధని హైస్కూల్ విద్యార్థులు గురువారం ముందస్తు హోలీ వేడుకలు జరుపుకున్నారు. ఈనెల 14న హోలీ పండుగ సందర్భంగా పాఠశాలకు సెలవు కావడంతో ఒకరోజు ముందే ఈ వేడుక చేసుకున్నారు. ఈ సందర్భంగా పరస్పరం రంగులు చల్లుకొని హోలీ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ యాకాంతంగౌడ్ మాట్లాడుతూ రసాయన రంగులు కాకుండా సహజసిద్ధంగా లభించే రంగులతో మాత్రమే హోలీ ఆడుకోవాలని విద్యార్థులకు సూచించారు.

# సరస్వతి పుష్కరాల పనుల్లో వేగం పెంచాలి..

**ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించిన కలెక్టర్ రాహుల్ శర్మ**

**కాళేశ్వరం ఈవో కార్యాలయంలో అధికారులతో సమీక్ష సమావేశం**

**భక్తుల సౌకర్యార్థం చేపట్టిన అభివృద్ధి పనులను శరవేగంగా పూర్తి చేయాలి**

**ప్రభాతవార్త,జయశంకర్ భూపాలపల్లి బ్యూరో**

సరస్వతి పుష్కరాల పనుల్లో వేగం పెంచాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. గురువారం కాళేశ్వరం ఈఓ కార్యాలయంలో ఎస్పి కిరణ్ ఖరేతో కలిసి పుష్కరాల సందర్భంగా చేపడుతున్న పనులపై పంచాయతి రాజ్, విద్యుత్, ఇరిగేషన్, ఆర్ డబ్ల్యూఎస్, వైద్య, దేవస్థానం అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఏప్రిల్ 25 వరకు పుష్కరాల అన్ని పనులు పూర్తి చేయాలని స్పష్టం చేశారు. పుష్కరాల సందర్భంగా భక్తుల సౌకర్యార్థం చేపట్టిన అభివృద్ధి పనులను వేగంగా పూర్తి చేయాలని సూచించారు. పనుల్లో జాప్యం తగదని, వేగవంతం చేయాలని ఆదేశించారు. ముఖ్యంగా ఘాట్లు, రోడ్లు, శానిటేషన్, తాగునీటి సదుపాయాల పనులను గడువులోగా పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా, అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు. పనుల పురోగతిపై ప్రతి వారం సమీక్షి ంచి, తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పుష్కరాల నిర్వహణలో సంబంధిత శాఖల సమన్వయం ఎంతో ముఖ్యమని, అందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు. అనంతరం వివఐపీ ఘాటును సందర్శించి వివిఐపీ ఘాట్ నుంచి స్నాన ఘట్టాల వరకు అప్రోచ్ రోడ్డు నిర్మాణం, సరస్వతి తల్లి విగ్రహ ఏర్పాటు స్థలాన్ని పరిశీలించారు. ఎస్పీ కిరణ్ ఖరే మాట్లాడుతూ.. వాచ్ టవర్ ఏర్పాటు చేయాలని సూచించారు. వాహనాల పార్కింగ్ స్థలాలు గుర్తించి నివేదిక అందజేయాలని తెలిపారు. అనంతరం గోదావరిలో నీటి నిల్వలు పరిశీలించారు. మే మాసం వరకు ఎంత మేరకు నీటి నిల్వలు ఉంటాయో ఇప్పటి నుండే పర్యవేక్షణ చేయాలని ఇరిగేషన్ ఈ ఈ ని ఆదేశించారు. త్రివేణి సంగమం వరకు భక్తులు వెళ్లడానికి అనువుగా మట్టి రోడ్డు నిర్మాణం చేయాలని, అలాగే చలువ పందిళ్లను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థలు అదనపు కలెక్టర్ విజయలక్ష్మి ్మ, ఇరిగేషన్ ఈఈ తిరుపతి, పీఆర్ ఈ ఈ వెంకటేశ్వర్లు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ మధుసూదన్, డిపిఓ నారాయణరావు, విద్యుత్ శాఖ డీఈ రామిరెడ్డి, దేవస్థానం ఈవో మహేష్, ఆర్కి టెక్చర్ సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.





# ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ ద్వారా బోధన

**వీడియో కాన్ఫరెన్స్ లో రాష్ట్ర విద్యాశాఖ సెక్రటరీ, కమిషనర్**



**మహబూబాబాద్ బ్యూరో,మార్చి13,ప్రభాతవార్త:**

ప్రభుత్వ పాఠశాలల్లో ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ ద్వారా బోధన ప్రారంభమవుతుందని రాష్ట్ర విద్యాశాఖ సెక్రటరీ యెగితారాణా, కమిషనర్ ఈ.వి నర్సింహారెడ్డిలు తెలిపారు. గురువారం హైద్రాబాద్ నుండి ఆయా జిల్లాల కలెక్టర్లు, విద్యాశాఖ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి మాట్లాడుతూ ఎస్సిఈఆర్టి ఆధ్వర్యంలో తెలంగాణ విద్యాశాఖ మౌళిక భాషాగణిత సామర్థ్యాల సాధన కార్యక్రమంలో ఎఫ్ఎల్ఎన్లో కృత్రిమ మేథను ఉపయోగించి బోధనను మెరుగుపర్చడానికి ఏఎక్స్ఎల్, ఎక్స్టెప్ ఫౌండేషన్ సహకారంతో మొదటిదశలో పైలెట్ ప్రాజెక్టుగా ఆరు జిల్లాల్లో ప్రారంభించిందని, ఆయా జిల్లాలో మెరుగైన ఫలితాలు ఉన్నందున రాష్ట్రంలోని మిగిలిన అన్ని జిల్లాలలో ఈ నెల 15న ప్రారంభించనున్నట్లు తెలిపారు. ప్రతి జిల్లా నుండి నలుగురికి రాష్ట్రస్థాయిలో శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. మహబూబాబాద్ జల్లాలో సెలెక్ట్ అయిన 7పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులకు ఒకరోజు ఒరియంటేషన్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.

జిల్లా స్థానికసంస్థల అధనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టొప్పో మాట్లాడుతూ 3,4,5 తరగతుల్లో ప్రాథమిక స్థాయిలో భాషలో అభ్యసనా సామర్థ్యాలు, అలాగే గణితంలో చతుర్విధ ప్రక్రియలో వెనుకబాటులో ఉంటున్నారన్నారు. ఏఐ కృత్రిమ మేథను విద్యారంగంలో ఉపయోగించడం చాలా ఉపయోగపకరమైన ఆలోచన అని, ఎంపికైన పాఠశాలల ఉపాధ్యాయులకు అభినందనలు తెలిపారు. ఏఐ బోధన తక్కువ అభ్యసన స్థాయి కలిగిన విద్యార్థులకు వారివారి స్థాయిలకు అనుగుణంగా ప్రశ్నలను రూపొందించి వారిలో అభ్యసన సామర్థ్యాలు పెరిగేలా దోహదపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్.పిలుగా అజాద్ చంద్రశేఖర్, రవికుమార్ ఎంఈవో, విజయ్కుమార్ ఎస్సి హెచ్.ఎం, యాదగిరి ఎస్జిటిలు వ్యవహరించారు.

# ప్రైవేట్ ఆసుపత్రుల్లో తనిఖీలు

**డియంహెచ్వో మురళిధర్**

**మహబూబాబాద్,మార్చి13,ప్రభాతవార్త:**

మహబూబాబాద్ మున్సిపాలిటి పరిధిలో పలు ప్రైవేట్ ఆసుపత్రులను, స్కానింగ్ సెంటర్లను జిల్లా వైద్య,ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ మురళిధర్ గురువారం ఆకస్మికంగా తనిఖీలు చేపట్టారు. పట్టణంలోని ఆరోగ్య ఆసుపత్రిలో స్కానింగ్ సెంటర్ను పరిశీలించగా రికార్డుల నిర్వహణ సరిగా లేనందున షోకాజు నోటీసులు జారీచేస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా శారధ నర్సింగ్హోంను తనిఖీ చేశారు. ఆసుపత్రుల్లో రికార్డుల నిర్వహణ సక్రమంగా చేయాలని, రెండు సంవత్సరాల వరకు భద్రపరుచాలని తెలిపారు. ఆసుపత్రిలో ధరల పట్టికను, ఆసుపత్రి రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ను ప్రదర్శించాలని అన్నారు. ఈ తనిఖీల్లో ప్రోగ్రాం అధికారి డాక్టర్ సారంగం, మాస్మీడియా అధికారి కొప్పు ప్రసాద్, ఆరోగ్య విద్యాబోధకులు కె.వి రాజు, ఎల్.డి కంప్యూటర్ అరుణ్ తదితరులు పాల్గొన్నారు.



# సీఎం పర్యటన ఏర్పాట్లు పకడ్బందీగ నిర్వహించాలి

**అధికారులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలి.. జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్బాషా**

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**

ముఖ్యమంత్రి పర్యటనకు ఏర్పాట్లను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో సీఎం పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లపై అదనపు కలెక్టర్లు పింకేష్ కుమార్, రోహిత్ సింగ్, డీసీపీ రాజమహేంద్ర నాయక్లతో కలిసి జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 16న స్టేషన్ఘనపూర్లో రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో వివిధ శాఖల అధికారులకు కేటాయించిన విధులను బాధ్యతాయుతంగా నిర్వర్తించాలని, అధికారులందరూ సమన్వయంతో పనిచేయాలన్నారు. ముఖ్యమంత్రితో పాటు కార్యక్రమంలో పాల్గొనే వీవీఐపీలకు అన్ని వసతులను సమకూర్చాలని, సీఎం జిల్లాకు చేరుకున్న మొదలు నుంచి తిరిగి వెళ్ళే వరకు ఎక్కడా కూడా ఎటువంటి పొరపాట్లకు తావులేకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని, ఎవరెవరికి ఏ ఏ బాధ్యతలు అప్పగించారో వారు సమర్థవంతంగా నిర్వర్తించాలని సూచించారు. హెలీప్యాడ్ వద్ద అగ్నిమాపక యంత్రంతో సిబ్బంది, బ్యారికేడింగ్, అంబులెన్స్, ఆక్సిజన్ సిలిండర్, మెడికల్ సిబ్బంది అందుబాటులో ఉండాలని, స్టేజ్, పోడియమ్స్, ఫ్లెక్సీ, పార్కింగ్ వద్ద సూచిక బోర్డులను ఏర్పాటు చేయాలని, పారిశుధ్య నిర్వహణలో భాగంగా పరిశుభ్రతా చర్యలు చేపట్టాలన్నారు. బహిరంగ సభకు విచ్చేసే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన ఏర్పాట్లు చేయాలన్నారు. వేసవి దృష్ట్యా తాగునీటి వసతి, మూత్రశాలలు, మజ్జిగ ప్యాకెట్ లు, అలాగే ప్రతి కంపార్ట్మెంట్లలో ఇద్దరు ఏఎన్ఎంలను నియమించాలన్నారు.

విద్యుత్ సరఫరాకు ఆంతరాయం కలగకుండా తగు జాగ్రత్తలు పాటించాలని, సరిపడా ఓఆర్ఎస్ ప్యాకెట్లు, ఔషధాలను అందుబాటులో ఉంచాలన్నారు. అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవాల ఏర్పాట్లను ఆయాశాఖల అధికారులు పర్యవేక్షిస్తూ పూర్తిచేయాలని తెలిపారు. ఈ సమీక్ష సమావేశంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు సుహాసిని, హనుమాన్ నాయక్, ఆర్డీఓలు గోపీరాం, వెంకన్న, జెడ్పీ సీఈవో మాధురీ కిరణ్ చంద్రషా, డిప్యూటీ జెడ్పీ సీఈవో సరిత, డీపీఓ స్వరూప, డీఆర్డీఏ వసంత, వివిధ శాఖల జిల్లా అధికారులు, తహసీల్దార్లు, ఇతర సంబంధిత అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.





# పన్ను వసూళ్ల లక్ష్యాలను చేరుకోవాలి

**సిడిఎంప డా. టి కే శ్రీదేవి**

**పన్ను మాఫీ తగ్గింపు వడ్డీ రాయితీ రిబెట్ అవకాశాలు ఉండవని పన్నులు చెల్లించాలన్న సిడిఏంఎ....**

**రాష్ట్రవ్యాప్త మున్సిపల్ కమిషనర్లు అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహణ... బల్దియా ప్రధాన కార్యాలయం నుండి పాల్గొన్న కమిషనర్ డా. అశ్విని తానాజీ వాకడే.**

**వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త**

పన్ను వసూళ్ల లక్ష్యాలను చేరుకోవాలని సిడిఎంప డా. టి కే శ్రీదేవి అన్నారు. గురువారం రాష్ట్రవ్యాప్త మున్సిపల్ కమిషనర్లు అధికారులతో హైదరాబాద్ నుండి పన్ను వసూళ్ల పురోగతి పై నిర్వహించిన టెలికాన్ఫరెన్స్ లో సి డి ఏం ఏ పాల్గొని సమర్థవంతంగా నిర్వహించుటకు దిశా నిర్దేశం చేశారు. బల్దియా ప్రధాన కార్యాలయం నుండి కమిషనర్ డా. అశ్విని తానాజీ వాకడే పాల్గొని ఇప్పటివరకూ జరిగిన పన్ను వసూళ్ల పురోగతిని సి డి ఏం ఏ కు వివరించారు. ఈ సందర్భంగా సి డి ఎం ఏ మాట్లాడుతూ మార్చి 31 లోగా 100!! పన్ను వసూళ్లు జరిగేలా చర్యలు తీసుకోవాలని, ప్రణాళిక బద్దం గా వ్యవహరించి లక్ష్యాన్ని చేరుకోవాలన్నారు. అనంతరం కమిషనర్ మాట్లాడుతూ నగర వాసులు విధి గా పన్నులు చెల్లించి నగరాభివృద్ధికి సహకరించాలని అన్నారు. పన్ను మాఫీ తగ్గింపు, వడ్డీ రాయితీ, రిబెట్ అవకాశాలు ఉండవని సిడిఎంప స్పష్టం చేశారని అన్నారు. కావున నగర ప్రజలు వెంటనే పన్నులు చెల్లించాలని, సుధీర్ఘ కాలం గా పన్నులు చెల్లించని వారికి ఇప్పటికే అధికారులు సిబ్బంది రెడ్ నోటీసులు అందజేశారని కావున వెంటనే పన్నులు చెల్లించాలని లేని యెడల 48 గం.లో రెసిడెన్షియల్, కమర్షియల్ సంబంధించిన ప్రాపర్టీ లను అధికారులు జప్తు చేస్తారని, కావున గృహ యజమానులు పన్నులు చెల్లించి సహకరించాలని కమిషనర్ కోరారు. ఈ కార్యక్రమం లో డిప్యూటీ కమిషనర్ రవీందర్ ,ప్రసన్న రాణి తదితరులు పాల్గొన్నారు.

